ISO 9001 COMPANY
Sterling
M :9100100959
:9573020870
SRI VENKATESHWARA
PUMPS & MOTORS
Authorised Dealers for
Sterling Addison
All Type Of Motors Repairing, Lifting & Fitting
SALES & SERVICES
Allwyn 'X' Road, Miyapur, Hyderabad - 500 049.

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 282, పేజీలు - 08

బుధవారం, జనవరి 24, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

MAHESH KUMAR KOVURY
CELL 9885624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MENS'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

## కేసీఆర్‌పై చర్యలకు
# రెడీ అయిన కాంగ్రెస్.?
### - ఏం జరుగనుంది.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లు సుదీర్ఘంగా పాలించిన కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రాష్ట్రాన్ని రూ.6 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ ఆరోపిస్తోంది. ఈమేరకు స్వేత పత్రాలను విడుదల చేస్తోంది. రాష్ట్ర ఆర్థిక, విద్యుత్ పరిస్థితిపై ఇప్పటికే స్వేత పత్రాలు విడుదల చేసింది. ఇక ఎన్నికల సమయంలో కుంగిన కేసీఆర్ మానస పుత్రిక కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్ విచారణకు ఆదేశించింది రేవత్ సర్కార్. ఇటీవలే రాష్ట్రవ్యాప్తంగా కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన రికార్డులను స్వాధీనం చేసుకుంది.

**ఎగిరి పడుతున్న బీఆర్ఎస్..**

అహంకారపూరిత వ్యవహారంతో అధికారం కోల్పోయింది బీఆర్ఎస్. ఒకవైపు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయడం, ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం, ఇంకోవైపు ఉద్యోగాల భర్తీలో అలసత్వం, ప్రశ్నపత్రాల లీకేజీ ఇలా చెప్పుకుంటూ పోతే కేసీఆర్ ఓటమిని అనేక కారణాలు ఉన్నాయి. అయినా తమ తప్పుల కారణంగానే ఓడిపోయామని బీఆర్ఎస్ ఇప్పటికీ అంగీకరించడం లేదు. ఎన్నికల జరిగి రెండ నెలలు కావొస్తున్నా కాంగ్రెస్ తప్పుడు హామీలతోనే తాము ఓడిపోయామని అదే అహంకార ధోరణితో బీఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు.

6లో ▶

## పార్లమెంట్ ఎన్నికల వేళ అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం
### - బీజేపీకి విపరీతమైన మైలేజ్



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం అత్యంత అట్టహాసంగా జరిగిన విషయం తెలిసిందే. చారిత్రాత్మక ఘట్టంగా అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం, బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరిగింది. దేశవ్యాప్తంగా ఉన్న హిందువులందరూ జైశ్రీరామ్ నినాదాలతో తమ గళాన్ని అయోధ్యకు వినిపించేలా హంగామా చేశారు. ఒక్కసారిగా హిందుత్వం దేశవ్యాప్తంగా పెల్లుబకటం హిందువులంతా ఐక్యంగా ఏకకంఠంతో జైశ్రీరామ్ నినాదాలు వినిపించడం ఆసక్తికరంగా మారింది. అయితే ఇందులో రాజకీయ కోణం కూడా ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బిజెపి తన సొంత కార్యక్రమంలా నిర్వహించింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలోనూ బిజెపి నాయకులు రంగంలోకి దిగి నిన్న అనేక కార్యక్రమాలను నిర్వహించారు. రాములవారి శోభాయాత్రలు, స్క్రీన్ వేసి మరీ అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవ ఘట్టాన్ని ప్రజలకు చూపించడం, అన్నదానాలు, భజనలు, నగరసంకీర్తనలు వంటి వాటిలో బిజెపి నేతలు కార్యకర్తలు చురుగ్గా పాల్గొన్నారు. ఇక ఈ కార్యక్రమాన్ని బిజెపి తన సొంత కార్యక్రమంలా నిర్వహించి హిందువుల మనోభావాలకు దగ్గరగా వెళితే కాంగ్రెస్ మాత్రం అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవాన్ని వ్యతిరేకిస్తూ వచ్చింది. రామాలయ పూర్తి కాకముందే ఎలక్షన్ స్టంట్ లో భాగంగా

6లో ▶

## రేవంత్ రెడ్డిని కలిసిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు సీఎంను కలిసినవారిలో ఉన్నారు. బీఆర్ఎస్ శాసనసభ్యులు సీఎంను కలవడంతో సర్వత్రా చర్చకు దారితీసింది. ఇందులోనూ కొత్త ప్రభాకర్ అపాయింట్‌మెంట్ తీసుకోగా,

6లో ▶

## చంద్రబాబు స్టార్ క్యాంపెయినర్ షర్మిల
### - జెండాలు జతకట్టడం వారి అజెండా
### - విపక్షాలకు సీఎం జగన్ మాస్ వార్నింగ్ - ఉరవకొండలో వైఎస్ జగన్ విమర్శలు






అనంతపూర్ (ప్రశ్న న్యూస్) ఉరవకొండలో వైఎస్ఆర్ ఆసరా నిధులకు బటన్ నొక్కే కార్యక్రమంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి సోదరి షర్మిలపై పరోక్ష విమర్శలు చేశారు. ఆమె చంద్రబాబుకు స్టార్ క్యాంపెయినర్ మారారని విమర్శలు గుప్పించారు. ఏపీలో చంద్రబాబుకు చాలా మంది స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారన్నారు. వారిలో బీజేపీలో కొంత మంది ఉన్నారని పక్క రాష్ట్రంలో ఉండే దత్తపుత్రుడు

6లో ▶

## టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా మాజీ
# డీజీపీ మహేందర్ రెడ్డి.?
### - గవర్నర్‌కు పైలు పంపిన ప్రభుత్వం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియామకానికి ప్రభుత్వం దరఖాస్తులు ఆహ్వానించింది. ఛైర్మన్ పదవి కోసం 50 మంది, సభ్యుల కోసం 321 మంది దరఖాస్తు చేసుకున్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి నిర్మలతో కూడిన స్క్రీనింగ్ కమిటీ దరఖాస్తులను పరిశీలించింది. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా విశ్రాంత ఐపీఎస్ అధికారి మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి నియామకం అయ్యే అవకాశం ఉంది. ఛైర్మన్ పదవి కోసం మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డితో పాటు మరో ఇద్దరి పేర్లను స్క్రీనింగ్ కమిటీ పరిశీలించింది. అయితే తెలంగాణకు చెందిన మహేందర్ రెడ్డికే ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. పరీక్షలను

6లో ▶

## తెలంగాణ మేనిఫెస్టో హామీలతోనే
# లోక్‌సభ ఎన్నికలకు



### - ఏఐసీసీ పరిశీలన

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ సమావేశం ఛైర్మన్, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన గాంధీ భవన్ లో సమీక్ష సమావేశం జరిగింది. ఎన్నికల ముందు ఒక మంచి ఎన్నికల మేనిఫెస్టో అందించగలిగాము రాష్ట్రంలో అన్నింటికంటే మంచి మేనిఫెస్టో ఇవ్వగలిగామమని శ్రీధర్ బాబు తెలిపారు.

మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీలు ఇచ్చాం అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేసే దిశగా అడుగులు వేస్తున్నాం అని ఆయన పేర్కొన్నారు.

రెండో రోజు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీలో పది లక్షల ఆరోగ్య పథకాన్ని అందించాము ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామన్నారు.

6లో ▶

## జగన్ అన్నగారు..
### ప్రత్యేక హెూదా, జాబ్ క్యాలెండర్ ఎక్కడ.?

- పీసీసీ చీఫ్ షర్మిల
- వైఎస్ షర్మిల సూటిప్రశ్నలు
- 2 పార్టీలు విఫలమన్న షర్మిల
- ప్రత్యేక హెూదాపైనే మొదటి సంతకం చేస్తాం

6లో ▶



# ఫిబ్రవరి నుంచే ఫ్రీ కరెంట్
### - కాంగ్రెస్‌లోకి 30 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మరో హామీని అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కసరత్తులు చేస్తోంది. తాజాగా, రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఉచిత్ విద్యుత్ పథకం అమలుపై కీలక ప్రకటన చేశారు. ఫిబ్రవరి నెల నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ హామీ అమలు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. మంగళవారం గాంధీభవన్‌లో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సమావేశమైంది. కోమటిరెడ్డితోపాటు మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ, ఇతర సభ్యులు పాల్గొన్నారు. ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై కమిటీ చర్చించింది. అనంతరం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామన్నారు. వంద రోజుల్లో అమలు చేసి తీరుతామని మంత్రి

6లో ▶

## బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులుగా
# కొత్త వారికి ప్రాధాన్యం
### - కేసీఆర్ భిన్నమైన ప్రయోగం చేయబోతున్నారా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం తర్వాత బీఆర్ఎస్ పార్టీ లోక్ సభ ఎన్నికలను చాలెంజింగ్ గా తీసుకుంది. ఆషామాషీగా కాకుండా పూర్తి స్థాయిలో విజయం కోసం ప్రయత్నించాలని నిర్ణయించుకుంది. అందుకే అభ్యర్థుల విషయంలో కేసీఆర్ ప్రత్యేకంగా కసరత్తు చేస్తున్నారు ప్రస్తుతం ఉన్న సిట్టింగ్ అభ్యర్థుల్లో బలంగా ఉన్న ఒకరిద్దర్ని తప్ప అందర్నీ మార్చేయాలనుకుంటున్నారు. దాదాపుగా అందర్నీ కొత్త వారిని దించి ప్రయోగం చేయాలనుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఇందు కోసం తటస్థులైన ప్రముఖుల్ని సంప్రదిస్తున్నట్లుగా చెబుతున్నారు. ఈ సారి కొన్ని చోట్ల ఊహించని అభ్యర్థులు ఉండే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

6లో ▶

## ధనవంతమైన జిల్లాగా
# రంగారెడ్డి
### - రెండో స్థానంలో హైదరాబాద్




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ధనవంతమైన జిల్లా రంగారెడ్డి ఆవతరించింది. హైదరాబాద్ ను వెనక్కి నెట్టి అగ్రస్థానానికి దూసుకెళ్లింది. తెలంగాణలో ఎక్కువ ఆదాయాన్ని సంపాదిస్తున్నది జిల్లాగా రంగారెడ్డి జిల్లా నిలిచింది. పర్ క్యాపిట ఇన్ కమ్ అధారంగా తెలంగాణలో రిచెస్ట్ జిల్లాగా రంగారెడ్డి తొలి స్థానంలో నిలవగా హైదరాబాద్ రెండో స్థానంలో నిలిచింది. మూడో స్థానంలో సంగారెడ్డి ఉంది.నాలుగో స్థానంలో మేడ్చల్ మల్కాజిగిరి, ఐదో స్థానంలో యాదాద్రి భువనగిరి, ఆరో స్థానంలో నల్గొండ, ఏడో స్థానంలో మహబూబ్ నగర్, ఎనిమిదో స్థానంలో మెదక్, తొమ్మిదో స్థానంలో భద్రాద్రి కొత్తగూడెం, పదో స్థానంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉంది. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్లానింగ్ డిపార్ట్ మెంట్ ఓ నివేదిక విడుదల చేసింది. తెలంగాణ ఎకానమి 2023 పేరుతో నివేదికను విడుదల చేశారు. రంగారెడ్డి జిల్లా పర్ క్యాపిట ఇన్ కమ్ రూ. 8.15లక్షలకు పైగా ఉండగా హైదరాబాద్ పర్ క్యాపిట ఇన్ కమ్ కేవలం రూ. 4.03లక్షలకు పైగా ఉంది. అలాగే హైదరాబాద్ వాసుల కంటే రంగారెడ్డి జిల్లా వాసులే ఎక్కువ ఆదాయం సంపాదిస్తున్నట్లు నివేదిక పేర్కొంది. ఐటీ హబ్ కారణంగానే రంగారెడ్డి రిచెస్ట్ జిల్లాగా మారిందని నిపుణులు చెబుతున్నారు. జోన్ల వారీగా హైదరాబాద్ పశ్చిమ ప్రాంతంలోని

6లో ▶

## గంటా శ్రీనివాస్ రాజీనామా ఆమోదం
### - స్పీకర్ నోటిఫికేషన్



అమరావతి (ప్రశ్న న్యూస్) టీడీపీకి ఎన్నికల వేళ ఏపీ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం షాకిచ్చారు. గతంలో విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమం నేపథ్యంలో తన పదవికి విశాఖ ఉత్తర ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్ సమర్పించిన రాజీనామాను

6లో ▶

# జగిత్యాలకు మంత్రుల రాక




**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** రాష్ట్ర ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జగిత్యాలకు వస్తున్నారు. మంత్రుల రాక సందర్భంగా బుధవారం మధ్యాహ్నం 1.00 గంటకు జగిత్యాల పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్ చౌరస్తా నుండి వారికి స్వాగతం పలుకుతూ పొన్నాల గార్డెన్ లో మధ్యాహ్నం 2.00 గంటలకు ఇరువురు మంత్రులకు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజక వర్గ పక్షాన సన్మాన కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

# త్వరలో భరోసా సెంటర్ ఏర్పాటు



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** వేదింపులు, నిరాదరణకు గురైన బాధిత మహిళలకు, బాలలకు ఒకే చోట మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజికల్ సపోర్టు ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ ఉమెన్ సేఫ్టీ వింగ్ అధ్వర్యంలో జిల్లాలో త్వరలో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా భరోసా సెంటర్ కోసం ఎంపిక చేసిన భవనాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి మౌలిక సదుపాయాలను ఇతర ఏర్పాట్లు గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మహిళలు, పిల్లలపై జరగే లైంగిక వేధింపులు ఇతర ఇబ్బందులు ఎదురైన వారికి భరోసా కేంద్రం బాసటగా నిలుస్తుందని అవసరమైన వైద్యం, న్యాయ సౌకర్యాలు, కౌన్సిలింగ్ తో పాటు తాత్కాలిక రక్షణ కూడా కల్పిస్తుందని అన్నారు. ఈ భరోసా సెంటర్ యొక్క ముఖ్య లక్ష్యం స్త్రీలను, పిల్లలను జరిగే హింసను తగ్గించడమని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, డిఎస్పి వెంకటస్వామి, సీసీఎస్, ఎస్బి ఇన్స్పెక్టర్ లు వెంకటేశ్వర్లు ,నాగేశ్వర రావు ఎస్.ఐ రహీం పాల్గోన్నారు

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ముఖ్య ఉద్దేశం

**- కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి**




**రాజేంద్రనగర్ (ప్రశ్న న్యూస్)** కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేసే ఉద్యేశంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలను వివరిస్తు వివిధ పథకాలకు కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయడమే ప్రధాన లక్ష్యంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కొనసాగుతుందని కేంద్ర పార్లమెంట్ వ్యవహారాలు, బోగ్గు గనుల, శాఖా మంత్రి ప్రహ్లాధ్ జోషి తెలిపారు. రాజేంద్రనగర్ పరిధిలోని పలు గ్రామాలలో నిర్వహించిన యాత్రలో పాల్గోన్న కేంద్ర మంత్రి మాట్లాడుతు, వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో ముఖ్యంగా ఉజ్వల యోజన, పీఎం స్వనిధి, పీఎం సురక్ష భీమా, ఆయుష్మాన్ భారత్ వంటి అనేక కేంద్ర పథకాల అమలుకు సంబంధించి ప్రజలలో అవగాహన పెంచడంమే లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే వికసిత్ భారత్ సంకల్ప యోజన యొక్క ముఖ్యమైన ఉద్దేశాన్ని వివరిస్తు బహుళ పథకాల క్రింద అర్హులైన బలహీన ప్రజలను చేరుకోవడానికి, అలాగే ఇప్పటి వరకు ఎలాంటి ప్రయోజనాలను ఎంచుకోలేని వారికి పథకాల గురించి పూర్తి సమాచారాన్ని ప్రచారం చేయడమే కాక ప్రజలకు వాటిపై అవగాహన కల్పిస్తు, వ్యక్తిగత అనుభవాన్ని పంచుకోవడం ద్వార ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో సంభాషిస్తు నిర్ధారించబడిన సమాచారం ద్వారా సంభావ్య లబ్ధిదారులను నమోదు చేయడానికి ఈ కార్యక్రమంలో వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు పాల్గొంటున్నాయని తెలిపారు. పేద ప్రజాల అభ్యున్నతికై కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ నియంత్రణాధికారి డాక్టర్. అరుణకుమారి, జిల్లా డిప్యూటి వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్. సృజన, డాక్టర్. దివ్య, డాక్టర్. ప్రభాకర్, రాజేంద్రనగర్ టీబీ యూనిట్ సీనియర్ ల్యాబ్ సూపర్ వైజర్ మహ్మద్ రహీం తదితరులు పాల్గోన్నారు.

## రాహుల్ గాంధీ జోడో న్యాయ యాత్రపై బి జే పీ దాడి దుర్మార్గం

**- మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ హాఫీజ్**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్రపై బీజేపీ గుండాల దాడి మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ హాఫీజ్ పేర్కొన్నారు. మంగళవారం నాడు ఆయన మెదక్ లో విలేకరులతో మాట్లాడుతూ దేశంలో జరుగుతున్న విభజన రాజకీయాలపై కాంగ్రెస్ పార్టీ ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉందని ప్రకటించారు. భారత్ జోడో న్యాయ యాత్ర ద్వారా దేశంలో సౌభ్రాతృత్వ వాతావరణాన్ని రూపొందిస్తున్నామన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశమంతా ప్రేమ, సహనం, ఈర్ష ద్వేషాలు దెబ్బతినకుండా ప్రజలంతా సుఖశాంతులతో ఉండే స్నేహభావాన్ని పెంపొందిస్తామన్నారు. రాహుల్ గాంధీ యాత్రకు లభిస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం దాడులకు దిగుతుందని ఆరోపించారు. అధికార పార్టీ చేస్తున్న దాడులకు తాము భయపడబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు రామిరెడ్డి, రవి పాల్గొన్నారు.

## సర్పంచ్ లొక్కిడి విజయ రాములు అధ్యక్షతన వికసిత్ భారత్




**ధర్పల్లి(ప్రశ్నన్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం సితాయిపేట్ గ్రామంలో సర్పంచ్ లొక్కిడి విజయ రాములు అధ్యక్షతన వికసిత్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రధానమంత్రి మోదీ సందేశాన్ని ఎల్.ఇ.డి ద్వారా చుపించారు. ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాలతో లబ్ధి పొందాలని సూచించారు. ప్రధానమంత్రి పథకాల క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ధర్పల్లి ఎంపీడీవో లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు నిధులు పొందాలంటే ప్రతి ఒక్కరు జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు తీసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డు తో బ్యాంకు ఖాతాలకు లింక్ చేసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ కార్డులు పొంది,ప్రైవేటు అసుపత్రుల్లో 5 లక్షల రూపాయల వరకు వైద్య ఖర్చులు పొందవచ్చన్నారు. ఇండ్లు లేని వారు ప్రధానమంత్రి ఆవాస్ యోజన, అటల్ పెన్షన్ యోజన, జీవన జ్యోతి బీమా, కిసాన్ సమ్మాన్ నిధి,తదితర పథకాలను వివరించారు.స్వయం ఉపాధి కోసం రుణాలు పొందాలని,ముద్ర లోన్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు.నేడు ప్రపంచ దేశాల కు భారత్ విశ్వగురువు పాత్ర పోషించే స్థాయికి ఎదిగిందని, ప్రధాని నరేంద్ర మోడీ అధ్వర్యంలో దేశం ఎంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని అయన కొనియాడారు. వరి పంట, ఇతర పంటలకు రసాయనాలు పిచికారి చేయడానికి డ్రోన్ మిషన్ ద్వారా తక్కువ ఖర్చుతోఎక్కవ ఎకరాలు పిచికారి చేసి అధిక లాభాలు ఉండవచ్చని , డ్రోన్ ద్వారా పొలములో పిచికారి చేసి రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో లొక్కిడి విజయ రాములు,ఉప సర్పంచ్ నిశాంత్, వార్డు మెంబర్లు, కార్యదర్శ,తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



**ములుగు (ప్రశ్న న్యూస్)నవంబర్** 1,2020 నాటికి డిగ్రి ఉత్తీర్ణత సాధించిన పట్టభద్రులు అర్హులు. వివిధ ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారులు నమోదు చేసుకోవాలి.ఫిబ్రవరి 6లోపు ఫారం 18 ద్వారా (ఆన్ లైన్)లేదా తహసిల్దార్ కార్యాలయాలలో ధరకాస్తు చేసుకోవచ్చు.వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎన్నికలకు జిల్లా లోని పట్టభద్రులు తమ ఓటహక్కును తహసిల్దార్ కార్యాలయంలో, రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో పట్టభద్ర ఓటర్లు తమ ఓటు నమోదు చేసుకున్నప్పటికి తిరిగి మరల నమోదు చేసుకోవాలని తెలిపారు. పట్టపద్రుల ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకున్న వారి విద్యార్హత సర్టిఫికెట్ల కాపీలు గెజిటెడ్ అధికారిచే ధ్రువీకరించి సమర్పించాలని అన్నారు. జిల్లాలో గత ఎమ్మెల్సీ 2021 ఎన్నికల సందర్భంగా 10323 మంది పట్టభద్రులు నమోదు చేసుకొగా, ప్రస్తుతం ఇప్పటి వరకు కేవలం 824 మాత్రమే నమోదు చేసుకోవడం జరిగి%శీ%దని కావున ఫిబ్రవరి 6వ తేదీ లోగా జిల్లాలోని పట్టభద్రులు, విద్యార్థిని, విద్యార్థులు, వివిధ ప్రభత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న పట్ట భద్రులైన ఉద్యోగులు, అధికారులు సిబ్బంది అందరూ సకాలం లో నమోదు చేసుకోవాలని కోరారు. నవంబర్ 1, 2023 ప్రామాణికంగా ఓటరు జాబితా రూపొందిస్తున్నామని, నవంబర్ 1 ,2020 నాటికి డిగ్రీ ఉత్తీర్ణత సాధించిన పట్ట భద్రులంతా ఓటర్లుగా నమోదు చేసుకునేందుకు అర్హులని కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి 6 లోపు ఫారం 18 ద్వారా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో నమోదు కొరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, ఫిబ్రవరి 24న డ్రాఫ్ట్ ఓటరు జాబితా రూపకల్పన చేస్తామని, మార్చి 14 లోపు డ్రాఫ్ట్ ఓటరు జాబితా పై అభ్యంతరాల స్వీకరిస్తామని, మార్చి 29 లోపు సదరు అభ్యంతరాలను పరిష్కరించి ఏప్రిల్ 4న తుది ఓటరు జాబితా విడుదల చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

**పట్టభద్రులు ఓటరు జాబితాలో నమోదుకు**

1) డిగ్రీ మెమో ఒరిజినల్ లేదా ప్రొవిషనల్ సర్టిఫికేట్.
2) ఓటర్ ఐడి కార్డు.
3) పాస్ ఫోటో.
4) ఆధార్ కార్డు.
5)ఫోన్ నంబర్, ఇ-మెయిల్ ఐడి.లతో ఆన్లైన్ అప్లికేషన్స్

http://ceotserms2.telangana.gov.in/mlc/form18.asp వెబ్సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు.

## కిక్కు కోసం కల్లులో అల్ఫాజోలం కొకైన్ కంటే ప్రమాదం అంటున్న నిపుణులు



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** కల్తీ కల్లు తయారీ కోసం డేంజరస్ డ్రగ్ అయిన అల్ఫాజోలం వాడుతున్నట్లు యాంటీ నార్కోటిక్ బ్యూరో(ఎన్‌ఏబీ) గుర్తించింది. అల్ఫాజోలం కలిపిన కల్లు వల్ల వేలాది మంది క్రమంగా మృత్యువాత పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఎన్‌ఏబీ దీనిపై ప్రత్యేక దృష్టి సారించింది. అల్ఫాజోలం రాష్ట్రానికి ఎక్కడి నుంచి వస్తుంది? ఎవరు సరఫరా చేస్తున్నారు? అనే విషయాలపై ఫోకస్ పెట్టేందుకు డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, ఎక్సయిజ్ శాఖలతో సమన్వయాన్ని ఏర్పరచుకుంటున్నారు. రాష్ట్రంలో గంజాయి తర్వాత అల్ఫాజోలం వాడకమే అధికమని అధికారులు చెబుతున్నారు.గడచిన రెండేళ్లలో 293 కిలోల అల్ఫాజోలంను అధికారులు స్వాధీనం చేసుకున్నారంటేనే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వేర్వేరు మార్గాల్లో రాష్ట్రానికి చేరుతున్న ఆల్ఫాజోలెంను ప్రధానంగా కల్తీ కల్లు తయారీలో ఉపయోగిస్తున్నారు. సాధారణంగా దీనిని నిద్రలేమి, యాంగ్జయిటీ సమస్యలతో బాధపడుతున్న వారికి మెడిసిన్గా ఉపయోగిస్తారు. ఒక రోగికి ఒకసారి 0.25 గ్రాముల డోసును మాత్రమే ఇస్తారు. దీనికి కారణం అల్ఫాజోలం అత్యంత ప్రమాదకరమైన డ్రగ్కావటమే.కల్లు ఎక్కువ కిక్ ఎక్కేందుకు విక్రయదారులు అల్ఫాజోలంను వినియోగిస్తున్నారని తెలంగాణ ఎన్‌ఏబీ చీఫ్ సందీప్శాండిల్య చెప్పారు. పదేళ్ల క్రితం వరకు కల్తీ కల్లు కోసం డైజోఫాం, క్లోరల్ హైడ్రేట్‌లను వాడేవారన్నారు. ప్రస్తుతం వీటితో పోలిస్తే వెయ్యి రెట్లు మత్తు కలిగించే అల్ఫాజోలం వాడుతున్నారు. దీని ధర 10 గ్రాములకు రూ.10 లక్షల వరకు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఈ పరిమాణంతో కనీసం 30 వేల సీసాల కల్లును తయారు చేస్తున్నారు. ఒక్కో సీసా రూ.50 ఉండగా.. సుమారు రూ.13.50 లక్షలు వ్యాపారులు సంపాదిస్తున్నారు. ఇటీవల ఎన్‌ఏబీ అధికారులు హైదరాబాద్లో దాడులు జరపగా 66 కాంపౌండ్‌లో కల్తీ కల్లు విక్రయిస్తున్నట్టుగా నిర్ధారణ కావడం ఈ దందా ఏ స్థాయిలో జరుగుతోందో స్పష్టం చేస్తోంది.రాష్ట్రానికి ముంబయి నుంచి ఈ డ్రగ్ వస్తోందని ఎన్‌ఏబీకి చెందిన ఓ అధికారి తెలిపారు. నగర శివార్లలోనూ తయారవుతోందనే అనుమానాలు ఉన్నాయన్నారు. ఈ డ్రగ్‌కు ఒకసారి అలవాటు పడితే బానిసలు అవుతారని తెలిపారు. లాక్డౌన్ సమయంలో ఈ డ్రగ్ కలిపిన కల్లు దొరక్క చాలా మంది విచిత్రంగా ప్రవర్తించటంతో పాటు కొందరు ఆత్మహత్య చేసుకున్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి.ఈ కల్తీ కల్లు సిండికేట్కు రాజకీయ అండదండలు పుష్కలంగా ఉన్నాయి. అధికారంలో ఉన్న పార్టీల నేతలను తమ వైపుకు తిప్పుకుంటారు. మహబూబ్నగర్లో కల్తీ కల్లు తాగి కొందరు చనిపోతే అప్పటి ఎక్సయిజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్. అనారోగ్య మరణాలని ప్రకటించారు. అయితే, విషయం పెద్దది కావడంతో కొన్ని శాంపిళ్లను ఫోరెన్సిక్ ల్యాబ్కు పంపారు. అయితే, వాటి ఫలితాలు ఇప్పటికీ తెలియరాలేదు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు.

**- భారత సంకల్పయాత్ర మండల ఇన్చార్జి అశోక్ సాదుల**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) భారతదేశ ప్రధానమంత్రి గౌరవనీయులు నరేంద్ర మోడీ చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర మన శివ్వంపేట మండలానికి కొద్ది రోజుల క్రితం ఈ యాత్ర రావడం జరిగింది. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర మండల ఇన్చార్జి అశోక్ సాదుల మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామ గ్రామానికి ఈ యొక్క "మోడీ గ్యారెంటీ గాడి" అనే ఎల్ఈడి స్క్రీన్ తో ఉన్న రథం, దానితోపాటు వివిధ శాఖల నుండి ప్రభుత్వ అధికారులు ప్రతి గ్రామంలోని సమావేశాలకు హాజరు కావడం జరిగింది. నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల గురించి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. కావున ఈ యాత్ర ఈరోజుతో మన శివ్వంపేట మండలంలో పూర్తయిందని ఆయన అన్నారు. ఈ వికసిత్ భారత్ సంకల్ప యాత్రను మన శివ్వంపేట మండలంలో విజయవంతంగా పూర్తి చేసినందుకు బ్యాంకు మేనేజర్లకు, వైద్యాధికారులకు, వ్యవసాయ అధికారులకు, పశువుల వైద్యాధికారులకు, మండలంలోని వివిధ శాఖల ప్రభుత్వ అధికారులకు, సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు, మీడియా మిత్రులకు, పత్రికా సోదరులకు, అలాగే భారతీయ జనతా పార్టీ నాయకులకు మరియు శివ్వంపేట మండల ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే శివ్వంపేట మండలంలోని ప్రజలందరూ నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అన్నింటిని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## ఎస్సీ ,ఎస్టీల గౌరవానికి భంగం కల్గించొద్దు

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా.**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )** స్థానిక కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా ఎస్సీ, ఎస్టి అట్రాసిటి విజిలెన్స్ ,మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధ్యక్షతన మెదక్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల అట్రాసిటీ చట్టం కు సంబంధించిన విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమీక్ష" సమావేశం లో ఎం ఎల్ సి శేరి సుభాష్ రెడ్డి, ఎం ఎల్ సి యాదవరెడ్డి లతో కలెక్టర్ రాజర్షి షా హాజరయ్యారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు ప్రవేశ పెట్టిన నివేదికలను ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి పరిశీలించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులలో బాధితులు అయిన దళితుల పట్ల పోలీస్ అధికారులు, ఇతర శాఖల అధికారులు సున్నితంగా వ్యవహరించాలని, వారికి వ్యవస్థ పట్ల విశ్వాసం కలిగించేలా అధికారుల పనితీరు ఉండాలని పేర్కొన్నారు. ప్రతి 3 నెలల కు ఒక సారి ఈ కమిటీ సమావేశం నిర్వహించాలని అన్నారు.ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ కేసులలో బాధితులకు అందవలసిన ఆర్థిక పరిహారం సకాలంలో అందించి వారికి సాంత్వన కలిగించేలా చూడాలని జిల్లా అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ లకి ఇతర సాధారణ కేసులలో వెళ్తున్న ప్రజల పట్ల సైతం పోలీస్ అధికారులు సున్నితంగా, సామరస్యంగా మెదిలేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో జిల్లా ఎస్పీ ని, ఎమ్మెల్సీ సుభాష్ రెడ్డి కోరారు.ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ సమాజం లో అందరూ ఒకటే అని ,ఎలాంటి వివక్ష లేకుండా సమాజం లో కలసి మెలసి జివించలన్నరు .సమావేశం అనంతరం వారి వెంట వచ్చిన పలువురు సర్పంచుల సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను ఎమ్మెల్సీ శేరి కోరారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ బాల స్వామి, అదనపు కలెక్టర్ లు రమేష్, వెంకటేశ్వర్లు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి విజయలక్ష్మి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, డీఎస్పీలు, విజిలెన్స్ కమిటీ సభ్యులు, తదితర అధికారులు ఉన్నారు

# ప్రజాసేవకు ప్రతిరూపం లోకేష్ బాబు

**- తేదేపా మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు**

**- ఓజిలి లో ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు**



**ఓజిలి( ప్రశ్న న్యూస్)** ప్రజాసేవకు ప్రతిరూపం లోకేష్ బాబు అని ఓజిలి తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు అన్నారు. మంగళవారం నారా లోకేశ్ బాబు జన్మదిన వేడుకలు ఓజిలి మండలంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలోమండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాతేదేపా యువ నాయకులుచింతల సతీష్ చంద్ర,ప్రకాష్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఆనంతరం బారీ కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం ఆగడాలకు అడ్డూ అదుపు లేకుండా పోతుందని, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నారా లోకేష్ బాబు ఐటీ శాఖ మంత్రి గా ఉన్నప్పుడు మన రాష్ట్రానికి అనేక కంపెనీలు తీసుకొచ్చారని వాటిలో నిరుద్యోగులకు ఉద్యోగ భృతి కల్పించారని, ఇప్పుడున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం పై కక్ష సాధింపులు చేపడుతుందని వాటిని త్వరలో ప్రజలు తిప్పికొడతారని హితవు పలికారు. తెలుగుదేశం నాయకుల పై కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్ని అడ్డంకులు అవాంతరాలు ఎదురైనా మొక్కవోని దీక్షతో లోకేష్ బాబువేల కిలోమీటర్ల పాదయాత్రను పూర్తి చేశారు అని వారు తెలిపారు. నేటితరం రాజకీయాలలో అత్యంత నిబద్ధత జవాబుదారితనం గల నాయకుడు లోకేష్ మాత్రమేనని వారు అన్నారు. పాదయాత్రలో ప్రజల కష్టసుఖాలను సమస్యలను సావధానంగా విని చూసిన లోకేష్ ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి నవ్యాంధ్రగా మార్చడంలో కీలక పాత్ర పోషించబోతున్నారుఅని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, తేదేపా సీనియర్ నాయకులు ప్రకాష్ నాయుడు,ప్రధాన కార్యదర్శి దాసరి నిరంజన్, తిరుపతి పార్లమెంటు బిసి సెల్ ప్రధాన కార్యదర్శి పాడి వెంకటసుబ్బయ్య,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాసులు, తిరుపతి జిల్లా ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఖలీల్ భాషా, ముస్లిం మైనార్టీ మండల అధ్యక్షులు షేక్ అల్లా బక్ష ,కార్తీక్ రాజు, సుబ్రహ్మణ్యం రాజు, పురుషోత్తం రాజు , మల్లికార్జున రాజు,కోటి, నాగయ్య, కస్తూరయ్య, పుల్లయ్య, తేదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రవేశ పెట్టిన పథకాలు అందరికీ అందించాలి

**- ఎంపిడిఓ లక్ష్మణ్**




**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం గుడి తాండ గ్రామం లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ లింబ్యా నాయక్. భారతదేశంలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు అవగాహన లేకపోవడం మూలంగా పథకాలన్నీ నీరుగారి పోతున్నాయి అన్న ఉద్దేశంతో భారత ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రతి ఒక్కరికి తెలియలని ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని గుడి తాండ సర్పంచి లింబ్యా నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు అధికారులు ఒక్కొక్క పథకానికి సవివరంగా వివరించి తెలియజేశారు. బేటి బచావో బేటి పడావో, మహిళల సాధికారతపై భరోసా ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద దరిద్రరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు బియ్యం ముద్ర యోజన పథకం కింద మొత్తం 61 లక్షల పైగా ముద్ర లోన్లు ఇందులో మహిళలకు 58 శాతం ఇచ్చారు, సుకన్య సమృద్ధి యోజన, బాలికల పేరిట 12 లక్షల ఖాతాలు ప్రారంభించారు. సరైన పౌష్టికాతతో దేశానికి వెలుగు పోషకాహార కార్యక్రమం కింద 22 లక్షల పైగా మందికి మహిళలకు బాలలకు ప్రయోజనం కలిగించారు, రైతు సంక్షేమ భరోసానికి పీఎం కిసాన్ దేశంలో తొలిసారిగా ఏడాదికి 6000 వంతు న ప్రత్యక్షంగా ఆదాయ మద్దతు సాయం అందించారు పిఎం కిసాన్ పథకం కింద 38 లక్షల మందికి రైతులకు తొమ్మిది కోట్ల మేర ప్రయోజనం కలిగింది ఈ కార్యక్రమంలో గుడి తండా సర్పంచ్ లింభ్య నాయక్, సెక్రెటరీ బాలకృష్ణ, ఎంపీడీవో లక్ష్మణ్, ఏపిఎం సునీత, ఐ డి సి సూపర్వైజర్ బుజ్జి, నిహారిక, లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీకి మద్దతుగా నిరసన



ఏటూరు నాగరం(ప్రశ్న న్యూస్)భక్తి ముసుగులో మతాల మధ్య చిచ్చులు పెడుతున్న కేంద్ర ప్రభుత్వ బి.జె.పి పార్టీ. మండల అధ్యక్షుడు చిటమట రఘు ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపడుతున్న న్యాయ్ జోడో యాత్ర ను బీజేపీ నాయకులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ ఏటూరునాగారం బస్టాండ్ సమీపంలో నిరసన ర్యాలీ. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు మాట్లాడుతూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.శాంతియుతంగా కొనసాగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర పై అస్సాం లో చేసిన దాడులను తీవ్రంగా మండల కాంగ్రెస్ పార్టీ తరుపున ఖండిస్తూ ఏటూరునాగారం బస్టాండ్ సమీపంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు రాహుల్ గాంధీ చేపడుతున్న జోడో న్యాయ్ యాత్ర ను అడ్డుకున్న బీజేపీ గుండాల పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ మండిపడ్డారు,అసోం ముఖ్యమంత్రి, భారతీయ జనతా పార్టీ (బిజెపి) నాయకుడు హిమంత బిస్వా శర్మ కాంగ్రెస్ యాత్రకు గౌహతి మీదుగా వెళ్లేందుకు అనుమతి నిరాకరించడం సిగ్గు చేటు అన్ని అన్నారు.మా అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో నిరాటంకంగా సాగిపోతున్న యాత్ర కోట్లాది ప్రజల హృదయాలను కలుపుతూ, వారిని చైనత్యపరుస్తూ దూసుకుపోవడాన్ని బీజేపీ జీర్ణించుకోలేకపోతోందని ఎద్దేవా చేశారు. అందుకే హిమంత్ బిస్వా శర్మ అవినీతి, నిరంకుశ పాలనలో గత కొన్ని రోజులలుగా ఇటువంటి నీచ దుశ్చర్యలు,కుట్రలకు బీజేపీ పదేపదే పాల్పడుతోందని ఆరోపించారు.బీజేపీ నాయకులు మతాల మధ్యలో చిచ్చులు పెడుతూ అల్లర్లు సృష్టిస్తున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ ఎన్ని ఆటంకలను ఎదుర్కొనైనా దేశాన్ని ఏకం చేసే యాత్ర న్యాయ్ జోడో యాత్ర కొనసాగిస్తూ ప్రజల్లోకి వెళ్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్ ,జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్ , జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, వంగపండ్ల రవి,ఈసం యాదయ్య, దేవులపల్లి విజయ్ కుమార్,జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సర్వ అక్షిత్,మండల మైనారిటీ అధ్యక్షులు సిరాజ్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చేల వినయ్ కుమార్. యూత్ అధ్యక్షులు బండారు లక్కీ.రంజిత్.పొలాబోయిన గోపాల్, వంగపండ్ల రవి. యూత్ నాయకులు నాగవత్ కిరణ్.వావిలాల పెద్ద ఎల్లయ్య. సునార్కని నాగరాజు హరికృష్ణ. గడ్డం మహేష్. తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ మాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో

# గణిత ప్రతిభా పరీక్ష




**సూర్యాపేట** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం లోనీ చిలుకూరు గ్రామంలో శ్రీనివాస రామానుజన్ జన్మదినం ( డిసెంబర్ 22) పురస్కరించుకొని ఈరోజు 23 వ తారీఖున జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం, విద్యార్థినీ, విద్యార్థులకు గణిత ప్రతిభ పరీక్ష వేరు వేరుగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మండల విద్యాధికారి ఎండి సలీం అనుమతితో చిలుకూరు ప్రధాన ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, బేతవోలు ప్రధానోపాధ్యాయులు తేజు రామ్ పర్యవేక్షణలో టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలుకూరు నందు మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు హాజరైనారు. ఈ పరీక్షకు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల నుండి 18 మంది విద్యార్థినీ, విద్యార్థులు ప్రతిభా పరీక్షలో పాల్గొన్నారు. వీరిలో తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం ,నుండి ప్రధమ, ద్వితీయ ,ర్యాంకులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ పరీక్షలో ఎంపికైన ప్రధమ, ద్వితీయ విద్యార్థినీ, విద్యార్థులు ఈనెల 27వ తారీఖున సూర్యాపేట జిల్లా జడ్పీహెచ్ఎస్ బాయ్స్ స్కూల్ లో జరిగే జిల్లాస్థాయి పరీక్షకు అర్హులవుతారు అని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, చిలుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్వహించిన గణిత ప్రతిభా పరీక్షలో తెలుగు మీడియంలో ప్రథమ శ్రేణి బి వైష్ణవి రామాపురం జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్, ద్వితీయ శ్రేణి కె రమ్య ఆచార్యగూడెం జడ్పీహెచ్ఎస్ స్కూల్, ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ శ్రేణి చరణ్ సాయి గౌడ్ జడ్.పి.హెచ్.ఎస్ చిలుకూరు, ద్వితీయ శ్రేణి పి పరిమళ జడ్పీహెచ్ఎస్ స్కూల్ చిలుకూరు ఎంపిక కావడం జరిగింది. ఈ నలుగురు జిల్లా స్థాయి పోటీ పరీక్షకు అర్హత సాధించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ పాఠశాల గణిత ఉపాధ్యాయులు సిహెచ్ రాములు, ఏ రామ్మోహన్, ఏ జనార్ధన్, వై రవికుమార్, కే రామిరెడ్డి, ఎస్ కే జానీ మియా, నాగరాజు స్కూలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భావితరాలకు మార్గదర్శి నారా లోకేష్ బాబు


**- మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ - తేదేపా కార్యాలయం లో అట్టహాసంగా లోకేష్ జన్మదిన వేడుకలు**



**నెల్లూరు బ్యూరో (ప్రశ్న న్యూస్)** భావితరాలకు మార్గదర్శి నేటి యువతకు నారా లోకేష్ బాబు ఆదర్శమనీ అనిమాజీ ఎమ్మెల్యే, గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ పాశిం సునీల్ కుమార్లి" అన్నారు.యువగళం పాదయాత్రపై అధికారం పక్షం ఎన్నో విమర్శలు చేసిన వాటన్నింటిని తిప్పికొట్టి.యువగళాన్ని దిగ్విజయం పూర్తి చేసి.వాళ్లందరూ ముక్కున వేలేసుకునే విధంగా చేసిన ఏకైక యువకుడు లోకేష్ బాబు అని కొనియాడారు. యువగళం పాదయాత్రలో. టీడీపీకి.మంచి ఊపు వచ్చిందన్నారు. అందరి కార్యకర్తల కష్టంతో.చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు.యువత అధ్వర్యంలో మంగళవారం భారీగా యువ దళపతి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలను పార్టీ కార్యాలయం లో యువత మరియు నాయకులు మధ్య మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ భారీగా నిర్వహించారు . లోకేష్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని రానున్న ఎన్నికల్లో విజయం సాధించాలని, రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు తేవాలని ఆయన ఆకాంక్షించారు. భారీ కేకును కట్ చేసి కార్యకర్తలకు నాయకులకు మిఠాయిలు పండ్లు పంచిపెట్టారు. ఆనంతరం మీడియాతో మాట్లాడుతతమ యువ నాయకుడు లోకేష్ బాబు ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో సంతోషంగా జరుపుకోవాలని.ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆయన తాతకి తగ్గ మనువడిగా.తండ్రికి తగ్గ తనయుడుగా మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. యువనాయకుడు నారా.లోకేష్ బాబు జన్మదిన సందర్భంగా పార్టీ కార్యాలయం లో యువత, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలతో కలసి కేక్ కటింగ్ కార్యక్రమం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ అన్నారు. ఈ రోజు నేతాజీ సుబాష్ చంద్ర బోస్ జయంతి రోజునే, మా యువ నాయకుని జన్మదినం కావడం చాలా సంతోషం అన్నారు.రాష్ట్రంలో ప్రతి వాడ నందు వేసిన సీసి రోడ్లు గాని, ప్రతి గ్రామం లో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్ లు గాని, మా యువ నాయకులు పంచాయతి రాజ్ మినిస్టర్ గా చేసిన అభివృద్దే అని అన్నారు.వారు చేసే ప్రతి పనిని యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు వస్తున్నారు.చరిత్ర లో నిలిచిపోయే విదంగా యువగలం ముగింపు కార్యక్రమం చేశారు. అప్పటి నుండి ఈ ప్రభుత్వానికి భయం పట్టుకుని ఉంది అని అన్నారు. నారా లోకేష్ బాబు వారి తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు,రాబోయే రోజులలో ఆయన తెలుగుదేశం పార్టీ ని ముందుండి నడిపిస్తారని, ఆ భగవంతుడు వారికి అష్ట ఐస్వర్యాలు, సంపూర్ణ ఆయురారోగ్యాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్,గూడూరు పట్టణ రూరల్ మండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు,కొండూరు వెంకటేశ్వర్లు రాజు,తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం.శ్రావణి రెడ్డి,కార్యదర్శి గుండాల భారతి,పట్టణ ప్రధాన కార్యదర్శి నరసింహులు,పట్టణ మహిళా అధ్యక్షురాలు గుండాల శ్రీదేవి,పార్లమెంట్ యువత ప్రధాన కార్యదర్శి బత్తిన ప్రణీత్ యాదవ్, నియోజకవర్గ యువత అద్యక్షుడు మువ్వా చరణ్, పార్లమెంట్ యువత సభ్యులు కళ్యాణ్,వేముల సునీల్, గుండాల సందీప్,పురిణి దయాకర్,వెంకటసాయి,శ్రీకాంత్,పార్వతయ్య టీఎన్ఎస్ఎఫ్ సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రెవెన్యూ శాఖలో కలెక్షన్ దందాలు

**- పట్టాకు వేల రూపాయలు డిమాండ్ చేస్తున్న వైనం**
**- విసిగిన పోతున్న ప్రజలు, రైతులు - పట్టించుకోని ఉన్నత అధికారులు**



**ఓజిలి(ప్రశ్న న్యూస్)** ఓజిలి రెవెన్యూ శాఖలో అవినీతి రాజ్యమేలుతోంది. మండలంలోని రెవెన్యూ శాఖలో కలెక్షన్ రాజుల అవతారం ఎత్తుతున్నారు కొంతమంది అధికారులు.ఏ చిన్న పని కోసం వెళ్లినా.పైసా లేనిదే ఫైల్ ముట్టడం లేదు అని ఆరోపణలు ఉన్నాయి. లంచం ఇచ్చుకోని వారు వస్తే చెప్పులు అరిగే వరకు తిరిగినా పని అవుతుందన్న గ్యారెంటీ లేదని ప్రజలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఓజిలి రెవెన్యూ శాఖకు అవినీతి చెద పట్టిం ది. తరచూ వ్యవసాయ భూముల పట్టా పాసు పుస్తకాలు పంపిణీకి, ఇతరత్రా పనులు చేయడానికి ఈ శాఖలోకి కొంద రు అధికారులు బాధితుల నుంచి లంచం డిమాండ్ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. వివిధ పనుల నిమిత్తం రెవిన్యూ కార్యాలయానికి వస్తున్న ప్రజలను అధికారులు పట్టించుకోవడంలేదని అధికారుల్లో మార్పు రావడం రావడంలేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . మరికొంత మంది అధికారులు ప్రైవేట్ వ్యక్తులను నియమించుకుని సామాన్యులను లంచాల కోసం పట్టి పీడిస్తున్నారు అని ఆరోపణలు ఉన్నాయి.మారుతున్న కాలానుగుణంగా అందరూ మారాలనే సామాతెను రెవెన్యూ అధికారులు వంట పట్టించుకున్నారు.

ఏసీబీ అధికారులకు దొరక్కుండా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తోంది. బాధితుల నుండి నేరుగా తీసుకుంటే ఏసీబీలకు పట్టుబడుతున్నామని ప్రైవేటు వ్యక్తులను నియమించుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదని పలువురు రెవెన్యూ అధికారులు ప్లాన్ చేస్తున్నారు అని బయట గుసగుసలు వినిపిస్తున్నాయి.

డబ్బులిస్తేనే కదులుతున్న ఫైల్స్ రెవెన్యూ కార్యాలయానికి వెళ్లిన ప్రతి ఒక్కరికి దగ్గర ఏ చిన్న పనికైనా మొదట ఎంత డబ్బుఇస్తావని అడిగిన తర్వాతే నీ పనేందని అడుగుతున్నారని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.డబ్బులివ్వని వారి పరిస్థితి మరీ ఘోరంగా తయారైంది.

డబ్బులివ్వని వారిని నేరుగా డబ్బులు అడగలేక ఇవాళ కాదు. సర్వర్ డౌన్ ఉంది. ఆ సారు లేదు .. ఈ సారు లేదు .. రేపు రాపో .. ఎల్లుండి రాపో .. అంటూ సాకులు చెబుతూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిప్పించుకుంటున్నారు . ఓజిలి రెవెన్యూ అధికారులపై ప్రత్యేక దృష్టి సారించి అవినీతిని అంతమొందించాలని ప్రజలు కోరుతున్నారు.



# జాతీయ ఆహార భద్రత మిషన్ పథకం



**నెక్కొండ :** వ్యవసాయ క్షేత్ర సందర్శనలో బాగంగా దీక్ష కుంట, టి. కే. తండా, సూరిపల్లి, చిన్నకోర్పొలు గ్రామాలు, నెక్కొండ మండలం లో జాతీయ ఆహార భద్రత పథకం క్రింద సరఫరా చేసిన వేరుశనగ మినికిట్ ప్రదర్శన క్షేత్రాన్ని సందర్శించిన డి.ఉష, జిల్లా వ్యవసాయ అధికారి, వరంగల్,.పి. సారంగం, కన్సల్టెంట్ (ఎన్ఎఫ్ఎస్ఎం), ఉమ్మడి వరంగల్ జిల్లా , నాగరాజు, రంజిత్ కుమార్ వ్యవసాయ విస్తరణ అధికారులు , రైతులు సందర్శించి రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది.

**వేరు శనగ :** వేరు శనగ పంటలో ప్రస్తుతం ఎకరాకు 200 కిలోల జిప్సంను వేసుకుంటే కాయల సైజు బాగా ఉండి నాణ్యమైన గింజలు వస్తాయి. వేరుశనగలో ఆకు ముడత పురుగు నివారణకు క్లోరిపైరిఫాస్ 500 మి.లి . లేదా ఎసిఫేట్ 300 గ్రా. 200 లీటర్ల నీటికి చొప్పున కలుపుకొని ఎకెరకు చొప్పున పిచికారి చేసుకోవాలి. పొగాకు లద్దె పురుగు నివారణకు ఫ్లూబెండమైడ్ 40 మి.లి. ఎకరాకు 200 లీటర్ల నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి లేదా విషపు ఎరను తయారు చేసుకొని ( వరి తవుడు 5 కిలోలు + బెల్లం అర కిలో + మోనో క్రోటోఫాస్ 500 మి.లీ . )చొప్పున ఎకరాకు కలుపుకొని సాయంత్రం వేళలో పొలంలో చల్లుకోవాలి.

**వేరు శనగ లో కలుపు నివారణ :** వేరు శనగ విత్తిన 20-25 రోజులకు ఇమాజితా పైర్ +ఇమజామాక్స్ (ఒడిస్సి ) 100 గ్రా. లు లేదా ఇమాజితా పైర్ 250 మి. లి + క్విజాల్ ఫాఫ్ ఈథైల్ 350 మి. లీ. ఎకరాకు చొప్పున పిచికారీ చేసుకోవాలి.

**వరిలో కాండం తొలుచు పురుగు నివారణ:** వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి తీసుకోవడానికి ఎకరాకు 8 లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. ఈ లింగాకర్షణ బుట్టలలో25-30 మొగరెక్కల పురుగులు వారానికి గమనించినచో నష్టపరిచే స్థాయిగా పరిగణించాలి. 20 నుండి 25 రోజుల దశలో కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు 10 కిలోలు లేదా క్లోరంట్రానిలీ ప్రోల్ 4 జి గుళికలు - 4 కిలోలు లేదా కార్టాఫ్ హైడ్రాక్లోరైడ్ ఫోర్ జి గుళికలు-8 కిలోలు ఎకరాకు సమానంగా ఇసుకలో కలుపుకొని పల్చగా నీరు ఉంచుకొని కలిసే విధంగా పిలక దశలో చల్లుకోవాలి. లేదా క్లోరంట్రానిలిప్రోల్ 60 మి.లీ. లేదా కార్టాఫ్ హైడ్రాక్లోరైడ్ 400 గ్రాములు ఎకరాకు చొప్పున 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకున్నచొ అరికట్టవచ్చును. లేదా టెట్రానిలి ప్రోల్ -80 మి లీ. ఎకరాకు ఎకరాకు చొప్పున 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకున్నచొ అరికట్టవచ్చును.

**వరి అగ్గి తెగులు నివారణకు :** ట్రైసైక్లజోల్ 120 గ్రా. లేదా ట్రైసైక్లజోల్ +మ్యాంకోజబ్ ( మెర్జర్) 500 గ్రా. లు ఎకరాకు లేదా టేబుకోనాజోల్ +ట్రైఫ్లాక్సీ స్ట్రోబిన్ (నేటివో ) 80 గ్రా. లు ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి.

**వరిలో కలుపు యాజమాన్యం:** ఎకరాకు ప్రెటిలాక్లోర్ + సేఫ్నర్ మందును 600-800 మి.లీ. విత్తిన 3-5 రోజులలోపు లేదా పైరాజోసల్ఫ్యూరాన్ ఈథైల్ 80-100 గ్రా. లేదా బ్యూటాక్లోర్ 1-1.5 లీ. లేదా ప్రెటిలాక్లోర్ 500 మి.లీ. లేదా ప్రెటిలాక్లోర్ + బెన్సల్ఫ్యూరాన్ మిథైల్ (లండాక్స్ పవర్) లేదా ప్రెటిలాక్లోర్+ పైరాజోసల్ఫ్యూరాన్ ( ఎరోస్) 4 కిలోలు ఇసుకలో కలిపి చల్లాలి.

ఎకరాకు సైహలోఫాఫ్ పి బ్యూటైల్ 300 మి.లీ. (ఊద, ఒడిపిలి) లేదా విత్తివ 15 రోజులకు లేదా బిస్పైరిబాక్ సోడియం 100 మి.లీ. విత్తిన 20 రోజులకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. బిస్పైరిబాక్ సోడియం వెడల్పాకు గడ్డి జాతిని కూడా అరికట్టును. వెడల్పాకు కలుపు నివారణకు 2,4-డి సోడియం సాల్ట్ 600 గ్రా. విత్తిన 25-30 రోజులకు పిచికారి చేయాలి. పంట దశను, కలుపు రకాన్ని బట్టి కలుపు మందును ఎంచుకోవాలి. తుంగ మరియు గడ్డి జాతి కలుపు నివారణకు పెనాక్సులం+ చ్చలాఫ్ బ్యూటీల్ (వివయ/రిపిఒకా) ఎకరాకు 800 మి.లీ. లీటర్లు చొప్పున పిచికారి చేయాలి.

**2) మొక్కజొన్న:-** మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు మొదటి దశలో వేపనూనె 5 మి.లీ లేదా ఇమామ్యాక్టిన్ బెంజోయేట్(ప్రోక్లేమ్) 0.4 గ్రా.లేదా స్పైనోసాడ్(ట్రేసర్) 0.3మి.లీ లేదా క్లోరాంట్రనిలిప్రోల్ (కోరాజేన్)0.3 మి.లీ. ఒక లీటరు నీటి చొప్పున కలుపుకొని మొగిలోపల,సుడిలో పడే విదముగా పిచికారి చేసి పురుగును అరికట్టాలి.విషపు ఎరను తయారు చేసుకొని సుడిలో వేసుకోవాలి. అంటే ఎకరానికి 10 కిలోల తౌడు, 2 కిలోల బెల్లం తీసుకొని, బెల్లమును 2-3 లీటర్ల నీటిలో కరిగించి, తరువాత తౌడులో కలిపి మిశ్రమాన్ని 24 గంటలు పులియనిచ్చి అరగంట ముందు ఈ మిశ్రమానికి 100 గ్రాముల థయోడికార్బ్ (లార్విన్) కలిపి మొక్క సుడిలో వేస్తే సమర్ధవంతముగా కత్తెర పురుగును అరికట్టవచ్చు అన్నారు.

ప్రజాప్రశ్న



# టీడీపీ నేత రంగాబాబుపై దాడి

**- పరామర్శించిన యార్లగడ్డ**

**గన్నవరం** గన్నవరం లో టీడీపీ కి చెందిన కాసరనేని రంగబాబు పై వైసీపీ నాయకులు చేసిన దాడిని గన్నవరం టిడిపి ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు ఖండించారు. హైదరాబాద్ నుంచి నేరుగా అయన పిన్నమనేని హాస్పిటల్ కి చేరుకున్నారు. నేనున్నా మీకేం కాదు అంటూ ధైర్యం చెప్పారు. టీడీపీ కార్యకర్తలుకు నాయకులు కు ఎటువంటి ఇబ్బంది కలిగినా తెలుగు దేశం పార్టీ అండగా ఉంటుంది. రంగబాబు కి పూర్తి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. దాడికి సంబంధించిన వివరాలు పూర్తిగా అడిగి తెలుసుకున్నారు. పూర్తి ఆధారాలు ఉన్నా కూడా ఇంత వరకు నిందుతులను ఎందుకు పట్టుకోలేదని ప్రశ్నించారు. హాస్పిటల్ లో చికిత్స పొందుతూ నన్ను ఎంత గాయపరచిన నా ప్రాణం పోయే వరకు యార్లగడ్డ వెంకట్రావు విజయం కోసం కష్టపడతా అని అవసరం అయితే వీల్ చైర్ లో కూడా తిరుగుతా అని మాజీ పి ఏ సి ఎస్ బ్యాంకు ప్రెసిడెంట్ కాసరనేని రంగబాబు తెలిపారు.

# స్కూల్‌లో విద్యార్థిని మృతి

**- బంధువుల ఆందోళన**

**నల్గొండ** నల్లగొండ జిల్లా, కొండమల్లేపల్లి ప్రభుత్వ గురుకుల పాఠశాల విద్యార్థిని అనుమానాస్పద మృతి పై పేరెంట్స్ విద్యార్థి సంఘాలు ఆందోళన చేపట్టాయి. ఉదయం ప్రేయర్ టైంలో 9వ తరగతి విద్యార్థిని దాసరి భార్గవి" అకస్మాత్తుగా కళ్ళు తిరిగి పడిపోయింది. మొదట స్థానిక ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. సీరియస్ గా ఉండడంతో దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుపోయారు. ఆమె అప్పటికే చనిపోయిందని వైద్యులు తేల్చారు.అంగడిపేట గ్రామం, పిఏ పల్లి మండలానికి చెందిన భార్గవి.. తండ్రి ఆంజనేయులు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తల్లిదండ్రులు వచ్చి చూసిసరికి.. కూతురు చనిపోవడం, దాని మీద అనుమానం ఉన్నదని మృతురాలి తండ్రి దాసరి ఆంజనేయులు ఆరోపించారు. తల్లిదండ్రులు కుటుంబీకులతో సహా మృతురాలికి మద్దతుగా విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగడంతో.. పోలీసులు నచ్చజెప్పి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# పోచంపల్లి హ్యాండ్లూమ్ షాపులపై విజిలెన్స్ దాడులు

**భువనగిరి** యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలో పలు హ్యాండ్లూమ్ షాప్ లపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. సూరత్ నుంచి ప్రింటింగ్ చీరలు తెచ్చి ఇక్కత్ చీరలుగా అమ్ముతున్నారని ఆరోపణ నేపథ్యంలో ఈదాడులు జరిగాయి. పలు షాపుల్లో నకిలీ ఇక్కత్ చీరలను స్వాధీనం చేసుకొని.. వెంటనే షాప్ యజమానులకు నోటీసులు అందించారు.

# హాస్టల్‌లో యువకుడు ఆత్మహత్య


**మేడ్చల్** సూరారం పి.యస్ పరిధిలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. సూరారం లో బాయ్స్ హాస్టల్లో ఉంటున్న మృతుడు ప్రసన్న ( 27) గా గుర్తించారు. జీడిమెట్ల పారిశ్రామిక వాడలో దినసరి కూలీ గా విధులు నిర్వహిస్తున్న ప్రసన్న ఒరిస్సా వాసి గా గుర్తించారు. రూమ్ లో ఎవ్వరు లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసుకొన్న సూరారం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..

# భువనగిరి మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లపై నెగ్గిన అవిశ్వాస తీర్మానం



**భువనగిరి** భువనగిరి మునిసిపాల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కృష్ణయ్య మీద అవిశ్వాస తీర్మానం నెగ్గింది. అవిశ్వాస తీర్మానం అనుకూలంగా.. 31 మంది మద్దతు తెలిపారు. బీఆర్ఎస్ 16, కాంగ్రెస్ 9, బీజేపీ 6 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. నలుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు.

# అక్రమ నిర్మాణాల కూల్చివేతలు



**వరంగల్** వరంగల్‌లో అక్రమ నిర్మాణాలు కూల్చివేతలు కొనసాగుతున్నాయి. జీడబ్ల్యూఎంసి అధికారులు పార్కింగ్ కు అంతరాయం కల్పిస్తున్న షాపింగ్ మాల్స్ పై కొరడా ఝులిపించారు వరంగల్ చౌరస్తాలో వర్ణం షాపింగ్ మాల్ సైన్ బోర్డ్స్, పార్కింగ్ ప్లేస్ లో వ్యాపార నిర్మాణాలు తొలగించారు. నగరంలో పార్కింగ్ కు అంతరాయం కల్పిస్తే సహించేది లేదని అధికారులు హెచ్చరించారు. అయితే ఇవన్నీ రాజకీయ కక్షసాధింపు చర్యలే నని వ్యాపారులు అరోపించారు.

# వీరపాక్షి కి బ్రహ్మరథం పట్టిన దేవనకొండ మండల ప్రజలు

**దేవనకొండ** దేవనకొండ మండలం పాలకుర్తి, లక్కం దీన్నే, మాచపురం, తెర్నేకల్, గ్రామాలలో ఆలూరు వైసీపీ సమన్యాయకర్త విరుపాక్షి సోమవారం నాడు పర్యటించారు. ముందుగా పాలకుర్తి గ్రామంలో హర్షవర్ధన్ రెడ్డి నివాసానికి వెళ్లారు. హర్షవర్ధన్ రెడ్డి తనను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి తనుకు శాల్వా పూలు మాలలతో సత్కరించారు. అనంతరం పార్టీ బాగోగులు గురించి మాట్లాడారు, హర్షవర్ధన్ రెడ్డి తన అన్న కొడుకు ఉమా కాంత్ రెడ్డిని పరిచయం చేశాడు. అదేవిధంగా గ్రామాల్లో ఉన్న వైసిపి నాయకులను, తన వర్గాన్ని విరుపాక్షి కి పరిచయం చేశారు.గ్రామంలో ఉన్న పరిస్థితిని ఆయనకు వివరించారు. విరుపాక్షి కూడా సనుకూలంగా స్పందించి మీ సపోర్ట్ మాకు కావాలని కోరారు. దానికి అనుకూలంగా హర్షవర్ధన్ రెడ్డి స్పందించాడు. అనంతరం లక్కం దీన్నే గ్రామానికి వెళ్లి దేవాలయాల్లో చర్చిల్లో ప్రత్యక్ష పూజలు నిర్వహించారు. ప్రజల దగ్గరికి వెళ్లి వారి బాగోగులకు అడిగి తెలుసుకున్నాడు, అలాగే మాచాపురం గ్రామానికి చేరుకొని నిజల్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయన సపోర్ట్ కోరారు. దానికి ఆయనఅనుకూలంగా స్పందించారు. అనంతరం తెర్నేకల్ గ్రామానికి చేరుకున్నాడు అక్కడ వీరపాక్షి అభిమానులు వైసీపీ సీనియర్ నాయకుడు రాజన్న ఆధ్వర్యంలో విరుపాక్షికి బ్రహ్మరథం పట్టారు. ఆ గ్రామంలో ఉన్న వైసీపీ ఎంపీపీ భర్త లుముంబా, వైసీపీ మండల కన్వీనర్ మల్లికార్జున వైసీపీ ముఖ్య నాయకులను కలిసి పార్టీ భవిష్యత్తు గురించి మాట్లాడి ఎలాగైనా తనుకు సపోర్ట్ చేయాలని కోరారు దీనికి వీరంతా అనుకూలంగా స్పందించారు. విరుపాక్షి మీడియాతో మాట్లాడుతూ దేవనకొండ మండలంలో నాకు సీఎం జగన్మోహన్ రెడ్డి ఆలూరు వైసీపీ సమన్వయకర్తగా నియమించిన తర్వాత గ్రామాల్లో పర్యటించడం ఇదేమొదటిసారి అన్నారు. ఇంత పెద్ద ఎత్తున నాకు ప్రజలు, నాయకులు సపోర్ట్ చేసి నాకు బ్రహ్మరథం పట్టడం నాకు చాలా ఆనంద ఉందన్నారు. నన్ను ఇంతగా ప్రేమించిన వారందరికీ పేరుపేరునా నా యొక్క కృతజ్ఞతలు అన్నారు. ప్రతి ఒక నాయకుడు కూడా ఎక్కడ ఎలాంటి విమర్శలు చేయకుండా మేము పార్టీ కోసం పని చేస్తామని అందరూ అనుకూలంగా స్పందించారు. అందుకు చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దేవనకొండ ఎంపీటీసీ తపాల శ్రీనివాసులు, పొట్లపాడు కేశన్న, ఆస్పరి జడ్పిటిసి దొరబాబు, పాలకుర్తి సర్పంచ్ ప్రతాప్, తెర్నేకల్ సత్యరాజ్, ములుగుందం ప్రభాకర్ రెడ్డి, గుడుమురాళ్ల సుధాకర్ నాయుడు, పి కోటకొండ హరి, వెలమకూరు జయన్న, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ అమలుకు చర్యలు

**అమరావతి :** రాష్ట్రంలో త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ప్రేరేపిత రహిత ఎన్నికల పర్యవేక్షణను పెంపొందించేందుకు రూపొందించబడిన ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఇశ్రీవఞబితినీని ూవతిళిబీతీవ ఓజీనిజీణవఎవనిబి ూఎబబివఎ - ఖూటూ) అమలుకు భారత ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీల మధ్య అంతరాయం లేని సమన్వయం మరియు గూఢచార భాగస్వామ్యాన్ని నిర్ధారించడం ఈ వ్యవస్థ యొక్క ప్రధాన లక్ష్యం. ఆన్లైన్ ప్లాట్ ఫార్మ్ ద్వారా అమలయ్యే ఈ విధానం అమలు వల్ల ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీలు తీసుకునే చర్యలు, వాటికి సంబందించిన వివరాలు అన్నీ ఎప్పటి కప్పుడు ఆన్ లైన్లో నమోదు కావడమే కాకుండా అప్డేటెడ్ సమాచారం అందుబాటులో ఉండటం వల్ల ఎటు వంటి మానవ తప్పిదాలకు, అక్రమాలకు అవకాశం లేకుండా ఉండేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. 2023 డిసెంబర్ మాసంలో చత్తీస్గడ్, మధ్యప్రదేశ్, మిజోరాం, రాజస్థాన్ మరియు తెలంగాణ రాష్ట్రాలకు జరిగిన సాధారణ ఎన్నికల్లో తొలిసారి ఈ వ్యవస్థను విజయవంతంగా వినియోగించడం జరిగింది. ఆ అనుభవంతో త్వరలో ఎన్నికలు జరుగుసున్న రాష్ట్రాల్లో కూడా ఈ విధానాన్ని అమలు పర్చేందుకు అవసరమైన శిక్షణను ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, తమిళనాడు, కేరళ మరియు కర్ణాటక రాష్ట్రాల అధికారులకు ఇచ్చేందుకు బెంగుళూరుకు అధికార బృంధాన్ని పంపింది. ఈ ప్రక్రియలో భాగంగా భారత ఎన్నికల సంఘం అధికార బృంధం బెంగుళూరులో మంగళవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనాతో పాటు పలు కేంద్ర, రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల నోడల్ అధికారులు వీడియో కాన్ఫరెన్సు ద్వారా వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుండి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్సు ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు పాల్గొన్న ఈ శిక్షణా కార్యక్రమంలో బెంగుళూరు మరియు డిల్లీ నుండి భారత ఎన్నికల సంఘం అధికారులు పాల్గొని ఖూటూ వినియోగంపై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా వివరిస్తూ, ఆ వ్యవస్థ వినియోగంలో పలువురు అధికారులకు వచ్చిన సందేహాలను భారత ఎన్నికల సంఘం డైరెక్టర్ పంకజ్ శ్రీవాస్తవ్ నివృత్తి పర్చారు. ఈ శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్ (ఇశ్రీవఞబితినీని ూవతిళిబీతీవ ఓజీనిజీణవఎవనిబి ూఎబబివఎ - ఖూటూ) వినియోగం వల్ల ఆటోమేటిక్ గా డాటా జనరేట్ అవ్వడం, సేవ్ అవ్వడం వల్ల మానవ తప్పిదాలకు, డూప్లికేషన్ కు అవకాశం ఉండదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పోలీస్, ఎక్సైజ్, ఇన్కమ్ ట్యాక్సు, వాణిజ్య పన్నులు, నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో తదితర ఎన్ఫోర్సుమెంట్ ఏజన్సీలు ఈ వ్యవస్థను వినియోగించేటప్పుడు ఏ శాఖ ఎటు వంటి విధులను నిర్వహించాలి అనే అంశంపై ప్రొటోకాల్ సమస్య తలెత్తకుండా ఉండేందుకై ప్రామాణిక ఆపరేషన్ విధానాన్ని రూపొందిచాలని కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఖూటూ వినియోగంపై చక్కని అవగాహన కల్పించారని, అయితే డెమో నిర్వహణ సమయంలో ఈ వ్యవస్థ వినియోగంపై ఏమైనా సందేహాలు, సమస్యలు తలెత్తితే తక్షణమే వాటిని నివృత్తి పర్చేందుకు సంబంధిత అధికారులు అందుబాటులో ఉండాలని ఆయన కోరారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అడిషనల్ డి.జి. (లా అండ్ ఆర్డర్) ఎస్.బాగ్చీ, ఐ.జి.పి. పి. వెంకట రామి రెడ్డి, స్పెషల్ ఎన్ఫోర్సుమెంట్ బ్యూరో డైరెక్టర్ ఎం.రవిప్రకాష్, వాణిజ్యపన్నుల శాఖ స్పెషల్ కమిషనర్ అభిషిక్ కిశోర్, అదనపు సీఈవో పి. కోటేశ్వరరావు తదితరులతో పాటు ఎక్సైజ్, ఇన్కమ్ టాక్స్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో తదితర ఎన్ఫోర్స్మెంట్ ఏజెన్సీల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ఏపీ గ్రూప్ -1 అభ్యర్థులకు ఈనెల 28వ తేదీవరకు దరఖాస్తు గడువును పొడిగింపు

**అమరావతి** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగులకు గుడ్‌న్యూస్ తెలిపింది. గ్రూప్ -1 అభ్యర్థులకు దరఖాస్తు గడువును పెంచుతున్నట్లు ప్రకటించింది. వాస్తవానికి ఈనెల 21వ తేదీ దరఖాస్తుకు చివరి తేదీని నోటిఫికేషన్ లో ప్రకటించినప్పటికీ అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు ఈనెల 28వ తేదీవరకు దరఖాస్తు గడువును పొడిగించింది.ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ డిసెంబర్‌లో గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో 81 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటన జారీ చేసింది. డిప్యూటీ కలెక్టర్ పోస్టులు 9, ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ 18, డీఎస్పీ (సివిల్) 26, రీజనల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్ 6, కోఆపరేటివ్ సర్వీసెస్‌లో డిప్యూటీ రిజిస్ట్రార్ పోస్టులు 5, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ 4 పోస్టులను భర్తీ చేయనున్నట్లు వెల్లడించింది.జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి 3, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్,అసిస్టెంట్ అకౌంట్స్ అధికారి పోస్టులు 3, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ 2, జైళ్ల శాఖలో డిప్యూటీ సూపరింటెండెంట్, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ -2, అసిస్టెంట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పోస్టులు ఒక్కొక్కటి చొప్పున భర్తీ చేయనున్నామని కమిషన్ వెల్లడించింది.మార్చి 17న ప్రిలిమినరీ పరీక్ష ఆఫ్‌లైన్ మోడ్‌లో ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహించనున్నామని ప్రభుత్వం వెల్లడించింది. డిస్క్రిప్టివ్ విధానంలో నిర్వహించబోయే మెయిన్ పరీక్ష తేదీని ఇంకా ఖరారు చేయలేదని స్పష్టం చేసింది .

# టీడీపీ నిరసన

**నరసాపురం** సీఎం జగన్, నరసాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దమాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరసాపురం ప్రజలు ను ఎమ్మెల్యే మూడు సార్లు మోసగించారన్నారు..రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పదవి కోసం జిల్లా కేంద్రం ను తాకట్టు పెట్టారు. నరసాపురం నుంచి భీమవరానికి జిల్లా కేంద్రం తరలించారు. ఈ విషయం భీమవరం లో జరిగిన సీఎం సమావేశంలో పలువురు మాట్లాడారు.నరసాపురంలో మంజూరైన మెడికల్ కాలేజీను తరలించారు.రూ. 3,200 కోట్లుతో అభివృద్ధి పనులు అంటూ ప్రజలు ను దగా చేశారు. 14 నెలలు గడిచినా బటన్ నొక్కిన పనులు ప్రారంభం కాలేదన్నారు. ప్రజలు కు సిఎం, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు చేసిన మోసాలకు న్యాయం చేయాలంటూ ఆర్డీవో విన్నతి పత్రం అందజేశారు.సీఎం జగన్, నరసాపురం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అభివృద్ధి పేరుతో ప్రజలను మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దమాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నరసాపురం ప్రజలు ను ఎమ్మెల్యే మూడు సార్లు మోసగించారన్నారు..రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పదవి కోసం జిల్లా కేంద్రం ను తాకట్టు పెట్టారు. నరసాపురం నుంచి భీమవరానికి జిల్లా కేంద్రం తరలించారు. ఈ విషయం భీమవరం లో జరిగిన సీఎం సమావేశంలో పలువురు మాట్లాడారు.నరసాపురంలో మంజూరైన మెడికల్ కాలేజీను తరలించారు.రూ. 3,200 కోట్లుతో అభివృద్ధి పనులు అంటూ ప్రజలు ను దగా చేశారు. 14 నెలలు గడిచినా బటన్ నొక్కిన పనులు ప్రారంభం కాలేదన్నారు. ప్రజలు కు సిఎం, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు చేసిన మోసాలకు న్యాయం చేయాలంటూ ఆర్డీవో విన్నతి పత్రం అందజేశారు.

# జిల్లాలో త్వరలో భరోసా సెంటర్ ఏర్పాటు

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**జగిత్యాల :** వేదింపులు, నిరాదరణకు గురైన బాధిత మహిళలకు, బాలలకు ఒకే చోట మెడికల్, న్యాయసలహా, వైద్యం, కౌన్సిలింగ్, సైకాలజికల్ సపోర్టు ఇలా అన్ని సౌకర్యాలు ఒకే చోట కల్పిస్తూ ఉమెన్ సేఫ్టీ వింగ్ అధ్వర్యంలో జిల్లాలో త్వరలో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా భరోసా సెంటర్ కోసం ఎంపిక చేసిన భవనాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి మౌలిక సదుపాయాలను ఇతర ఏర్పాట్లు గురించి అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలు మరియు పిల్లలపై జరగే లైంగిక వేధింపులు ఇతర ఇబ్బందులు ఎదురైన వారికి భరోసా కేంద్రం బాసటగా నిలుస్తుందని అవసరమైన వైద్యం, న్యాయ సౌకర్యాలు, కౌన్సిలింగ్ తో పాటు తాత్కాలిక రక్షణ కూడా కల్పిస్తుందని అన్నారు ఈ భరోసా సెంటర్ యొక్క ముఖ్య లక్ష్యం స్త్రీలను మరియు పిల్లలను జరిగే హింసను తగ్గించడం అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు, డివిస్పీ వెంకటస్వామి,సీసీఎస్,ఎస్బీ ఇన్స్పెక్టర్ లు వెంకటేశ్వర్లు ,నాగేశ్వర రావు ,ఎస్.ఐ రహీం పాల్గోన్నారు.

# నేడు జగిత్యాలకు మంత్రుల రాక

**జగిత్యాల** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, అటవీ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ జగిత్యాలకు వస్తున్నారు. మంత్రుల రాక సందర్భంగా నేడు బుధవారం మధ్యాహ్నం 1.00 గంటకు జగిత్యాల పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్ చౌరస్తా నుండి వారికి స్వాగతం పలుకుతూ పొన్నాల గార్డెన్ లో మధ్యాహ్నం 2.00 గంటలకు ఇరువురు మంత్రులకు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజక వర్గ పక్షాన సన్మాన కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు.

# బేటీ బచావో... బేటీ పడావోపై అవగాహన



**జగిత్యాల :** బేటీ బచావో... బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ మండలంలోని నాగులూరు లచ్చక్క పేట, అర్పపల్లి ,రేచపల్లి గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో, ప్రభుత్వ పాఠశాలలలో,బేటిబచావో.. బేటి పడావో.. అవగాహన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగాగ్రామ సభలలో ఆడపిల్లల సంరక్షణ గురించి వారి యొక్క మానసిక అభివృద్ధి గురించి మంగళ వారం ఐసిడిఎస్ సూపర్వైజర్ లు లత,శైలజ లు అవగాహన కల్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికల హక్కు గురించి, బాలికలకు ఉన్న హక్కులను సద్వినియోగం చేసుకోవాలని, నేడు అమ్మాయిలకు రక్షణ కరువైందని వారి పట్ల లింగ వివక్షత చూపుతున్నారని ఆన్నారు. అలా కాకుండా అమ్మాయిలను కూడా అబ్బాయిలతో సమానంగా చూడాలని తెలిపారు.. పిల్లలు మంచి పోషకాహారం తీసుకొని భవిష్యత్తులో పిల్లలు గొప్పగా ఎదగాలని తెలిపారు..బాల్యం వివాహాల గురించి, పిల్లల అక్రమ రవాణా గురించి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది . ప్రతి అంగన్వాడీ కేంద్రాలలో మొక్కలు నాటి వాటికి స్ఫూర్తి దాయకమైన మహిళల పేర్లు పెట్టడం జరిగింది . ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచులు , ప్రాజెక్టు అధికారిని వాణిశ్రీ మేడం అంగన్వాడి టీచర్స్ అయాలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌కు, ఉన్నతాధి కారులకు కృతజ్ఞతలు

**- సర్పంచ్ సస్పెండ్ పట్ల హర్షం - ప్రజా దర్బార్ కు వెళ్లి తీరుతాం...**



**జగిత్యాల** జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా కు, జిల్లా, పంచాయతీ ఉన్నతాదికారులకు గ్రామ అభివృద్ధి కమిటి బుగ్గారం పక్షాన మంగళ వారం కృతజ్ఞతలు తెలిపారు. జి.పి.లో నిధుల దుర్వినియోగాన్ని గుర్తించి సర్పంచ్ మూల సుమలత ను సస్పెండ్ చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. మంగళ వారం గ్రామ అభివృద్ధి కమిటి అధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విడిసి కోర్ కమిటి చైర్మన్ చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశాల పర్యటనలో ఉన్న కారణంగా ముందస్తుగా వారు అపాయింట్ మెంట్ లభించలేదని అన్నారు. అందుకే నేడు వెళ్లాల్సిన చలో ప్రజా దర్బార్ ను వాయిదా వేయడం జరిగిందన్నారు. త్వరలోనే ముఖ్య మంత్రి అనుమతి తీసుకొని ప్రజా దర్బార్ కు గానీ, ఇతర సమయంలో గానీ హైదరాబాద్ వరకు తరలి వెళ్తామన్నారు. బుగ్గారం గ్రామ పంచాయితీ లో జరిగిన నిధుల దుర్విని యోగం, అవినీతి, అక్రమాలు, అధికారుల నిర్లక్ష్యం, చర్యలు తీసుకోకపోవడం ఇతరత్రా ముఖ్య అంశాలపై ముఖ్య మంత్రి కి వినతి పత్రాలు అందజేస్తామన్నారు. పెండింగ్ లో ఉన్న విజిలెన్స్ అధికారుల విచారణ ద్వారా గానీ, సిఐడి ఉన్నతాధికారుల ద్వారా గానీ విచారణ జరిపించి జి.పి. నిధుల పై తగు చర్యలు తీసుకోవాలని కోరుతామని తెలిపారు. అలాగే గ్రామ సమస్యలు, డబుల్ రోడ్డు తో ఏర్పడ్డ నష్టాలపై ముఖ్య మంత్రి కి వినతి పత్రం సమర్పిస్తా మన్నారు. దుర్వినియోగం అయిన సొమ్ము మొత్తాన్ని రికవరీ చేయాలని, బాధ్యులైన అందరిపై క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తామని తెలిపారు. జి.పి. నిధుల్లో కోటికి పైగా దుర్వినియోగం జరిగితే తూ... తూ... మంత్రంగా రికవరీ చేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని అన్నారు. రికవరీ అయిన సొమ్ము మొత్తాన్ని కూడా సర్పంచ్ సస్పెండ్ ఉత్తర్వుల్లో పేర్కొన లేదని చుక్క గంగారెడ్డి ఆరోపించారు. ఉప సర్పంచ్, వార్డు సభ్యులను, ప్రస్తుత పంచాయతీ కార్యదర్శిని కూడా సస్పెండ్ చేయకుండా ఉండడంలో అధికారుల అంతర్యం ఏమిటో... అని ఆయన పలు అనుమానాలను వ్యక్తం చేశారు. నిధుల దుర్వినియోగానికి సహకరించిన అధికారులపై కూడా చర్యలు తీసుకోవడం లేదని ఆయన మండి పడ్డారు. ఈ సమావేశంలో విడిసి అధ్యక్షులు నక్క చంద్రమౌళి, కోర్ కమిటి కో చైర్మన్ పెద్దనవేని రాగన్న, దిందిగాల దేవన్న, నూర చిలుకన్న, రాజన్న, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణం



**కోరుట్ల** కోరుట్ల నియోజకవర్గ మెట్ పల్లి మండలం లోని గండి హనుమాన్ దేవాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కోరుట్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు సరోజినమ్మ దంపతులతో పాటు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు.. భక్తుల అర్షద్వానాల నడుమ వేద పండితుల వేదోచ్చారణలు మంగళ వాయిద్యాల ప్రతిదనుల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించగా ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు విచ్చేసిన భక్తుల సౌకర్యం కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు, భక్తులు, మహిళలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ప్రమాదం

**బద్వేలు** యువత ట్రాఫిక్ నిబంధనలను పాటించాలిబద్వేల్ పట్టణంలోని శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ కళాశాల నందు 35వ జాతీయ రహదారి భద్రత మహోత్సవాలు వేడుకల్లో భాగంగా మంగళవారం యువశక్తి ద్వారాసామాజిక మార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి శేఖర్ రావు, బద్వేల్ అర్బన్ సిఐ యుగంధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట సాయి కృష్ణ విచ్చేసివిద్యార్థి విద్యార్థులకు ఉద్దేశించి మాట్లాడుతూ వాహనాలను వేగంగా నడపడం ప్రమాదకరమని తెలిపారు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడుపుతే ప్రమాదాలు జరగవు అని తెలిపారు వాహనాలలో ఇతరప్రాంతాలకు వెళ్లేటప్పుడు రహదారి పక్కన ఏర్పాటు చేసిన సూచికలను గమనించాలని సూచించారు,ప్రతి ఒక్కరూ తప్పనిసరిగాడ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండాలని అన్నారు వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగాహెల్మెట్ ధరించాలని తెలిపారు వాహనాలలో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు, విద్యార్థి విద్యార్థినీలు తదుపరులుపాల్గొన్నారు

# ప్రధాని నరేంద్ర మోడీకి మద్దత్తు తెలపండి

**- 18 సం.. నిండిన యువతీ, యువకులు మొదటి ఓటర్స్ గా మోడీకి మద్దతు తెలపండి**

**కోరుట్ల :** నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు బీజేవైఎం కోరుట్ల పట్టణ అధ్యక్షులు కలాల సాయిచంద్ ఆధ్వర్యంలో నమో నవోమత్ డేటా సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సమ్మేళనంలో ఇంటర్, డిగ్రీ కళాశాలలో 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు మొదటి ఓటర్స్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మద్దతుగా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి లేదా 7820078200 నెంబర్ కు మిస్ కాల్ ఇచ్చి రిజిస్టర్ చేసుకొని మద్దతు తెరపాలని కోరుతూ యువతీ, యువకులను బీజేవైఎం పట్టణాధ్యక్షుడు కలాల సాయిచంద్ కోరారు.. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు గుండేటి సాయికుమార్, కొక్కుల మనోజ్ ,జిల్లా ఉదయ్, అల్లే లవ కుమార్, పాతర్ల మణిదీప్, కంఠం రమణ ,మణిదీప్ ,అల్వాల వంశీ ,పలువురు నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# స్వర్ణ దేవాలయం, తిరుపతి ఆలయాలను అయోధ్య మించిపోనుందా!

**- బ్రోకరేజ్ సంస్థ జెఫరీన్ తన నివేదికలో అంచనా**



**అయోధ్య :** అయోధ్య రామ మందిరం కల నెరవేరింది. జన్మస్థలంలోని నిర్మించిన ఆలయంలో మర్యాద పురుషోత్తముడు సాక్షాత్కరించాడు. ఈ క్రమంలో యావత్ భారతీయులు అయోధ్య బాల రాముడిని దర్శించుకునేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. ఏటా కనీసం ఐదుకోట్ల మంది పర్యాటకులు అయోధ్యను సందర్శించే అవకాశం ఉన్నది. స్వర్ణ దేవాలయం, తిరుపతి ఆలయాలకు వచ్చే భక్తుల సంఖ్యను మించిపోతుందని బ్రోకరేజ్ సంస్థ జెఫరీన్ తన నివేదికలో అంచనా వేసింది. విమానాశ్రయం, రైల్వే తదితర మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద ఎత్తున ఖర్చు చేయడంతో అయోధ్య దేశంలోనే అతిపెద్ద పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని పేర్కొంది.కొత్త విమానాశ్రయం, రైల్వేస్టేషన్, రోడ్ కనెక్టివిటీ తదితర మౌలిక సదుపాయాల కల్పనకు 10 బిలియన్లకుపైగా ఖర్చు చేసినట్లు నివేదిక పేర్కొంది. దీంతో నగరంలో కొత్తగా హోటల్స్ ప్రారంభించడంతో ఇతర ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతాయని.. దాంతో పాటు అయోధ్యకు వచ్చే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతందని పేర్కొంది. భారత్‌లో ఎక్కువగా ఆలయాలను దర్శించుకునేందుకు ఆసక్తి చూపుతుంటారు. ఈ క్రమంలో భారత్‌లో మతపరమైన పర్యాటకమే అతిపెద్ద విభాగమని జెఫరీస్ పేర్కొంది.అనేక ప్రసిద్ధి చెందిన ఆధ్మాత్మిక కేంద్రాలు ప్రతి సంవత్సరం 10 నుంచి 30 మంది మిలియన్ల పర్యాటకులను ఆకర్షిస్తాయని తెలిపింది. తాజాగా కొత్తగా నిర్మించిన రామాలయంతో అయోధ్య సైతం గొప్ప పర్యాటక ప్రాంతంగా మారుతుందని పేర్కొంది. జెఫరిన్ నివేదిక ప్రకారం.. కొవిడ్‌కు ముందు అంటే 2018-19 సమయంలో పర్యాటకరంగం నుంచి జీడీపీకి 194 బిలియన్ డాలర్లు వచ్చింది. ఇది 2032-33 నాటికి ఎనిమిది శాతం వృద్ధి చెంది.. 443 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా.ప్రతి యేటా అమృత్‌సర్ స్వర్ణ దేవాలయాన్ని 3 నుంచి 3.5కోట్ల మంది పర్యాటకులు సందర్శిస్తారు. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ క్షేత్రమైన తిరుపతి శ్రీవారి ఆలయాన్ని ఏటా 2.5-3కోట్ల మంది వస్తుంటారు. అలాగే వాటికన్ సిటీకి తొమ్మిది మిలియన్ల మంది పర్యాటకులు వెళ్తున్నారు. ఇక సౌదీ అరేబియాలో ఉన్న మక్కాకు ఏటా 20 మిలియన్ల మంది వచ్చి వెళ్తుంటారు. ఇక ఏటా అయోధ్యను ఐదుకోట్ల మంది పర్యాటకులు సందర్శించే అవకాశం ఉందని జెఫరిన్ అంచనా వేసింది. అయోధ్యలో కొత్త విమానాశ్రయం మొదటి దశ ప్రారంభం కాగా.. పది లక్షల ప్రయాణికులు ఇక్కడి నుంచి రాకపోకలు సాగించే వీలుంటుంది.ఇక రైల్వేస్టేషన్‌ను రోజుకు 60వేల మంది ప్రయాణికులు వచ్చిపోయేలా విస్తరించారు. ప్రస్తుతం అయోధ్యలో 590 గదులతో దాదాపు 17 హోటల్స్ ఉన్నాయి. కొత్తగా 73 హోటల్స్‌ను నిర్మిస్తున్నారు. ఇండియన్ హోటల్స్, మారియట్, విందమ్ హోటల్స్ ఇక్కడ హోటల్స్‌ను నిర్మించేందుకు యూపీ సర్కారుతో ఒప్పందాలు చేసుకున్నాయి. అలాగే, ఐటీసీ సైతం అయోధ్యలో కంపెనీకి ఉన్న అవకాశాలను సైతం పరిశీలిస్తున్నది. అలాగే, ఓయో సైతం మరో వెయ్యి గదులను జోడించాలని ప్రయత్నిస్తున్నది. 1,200 ఎకరాల విస్తీర్ణంలో గ్రీన్‌ఫీల్డ్ టౌన్‌షిప్‌ను నిర్మించాలనేది ప్రణాళిక.

# తన సోదరి షర్మిలతో సహ అందరూ బాబు స్టార్ క్యాంపెయిన్లరే

**- ఏపీ సీఎం జగన్ పరోక్ష విమర్శలు**



**అమరావతి :** ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన సోదరి షర్మిల కాంగ్రెస్‌లో చేరికపై తొలిసారిగా స్పందించారు. రాష్ట్రాన్ని విడగొట్టిన పార్టీలోకి వెళ్లినవాళ్లు కూడా చంద్రబాబు క్యాంపెయినర్లే నని పరోక్షంగా విమర్శించారు. ఏపీ పీసీసీ అధ్యక్షురాలిగా ఆదివారం బాధ్యతలు చేపట్టిన షర్మిల తొలి ప్రసంగంలోనే అధికార వైసీపీ ప్రభుత్వాన్ని, సీఎం జగన్‌పై విరుచుకుపడ్డారు.దోచుకో..దాచుకో లాంటి షర్మిల వ్యాఖ్యలు వైసీపీ నాయకుల్లో ఆగ్రహం తెప్పించాయి. 15 రోజుల క్రితం ఢిల్లీలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నా, ఏపీ పీసీసీ బాధ్యతలు చేపట్టిన వరకు కూడా వైఎస్ జగన్ షర్మిలగురించి ఎక్కడా కూడా ఆరోపణలు చేయలేదు. మంగళవారం అనంతపురం జిల్లా ఉరవకొండలో వైఎస్సార్ ఆసరా పథకం కింద నిధులను విడుదల చేసి బహిరంగ సభలో మాట్లాడుతూ షర్మిలపై మాట్లాడారు.చంద్రబాబుకు చాలా మంది స్టార్ క్యాంపెయినర్లు ఉన్నారని, వారంతా పక్క రాష్ట్రంలోనే ఉంటారని విమర్శించారు. టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన నేత పవన్ కల్యాణ్, కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల కూడా పక్క రాష్ట్రానికి చెందిన వ్యక్తేనని పరోక్షంగా వ్యాఖ్యనించారు. చంద్రబాబు వదిన కూడా బాబు క్యాంపెయినర్లలో ఆమె ఒకరని దగ్గుబాటి పురందేశ్వరిపై ఆరోపణలు చేశారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై ఓటర్లకు అవగాహన కార్యక్రమం

**తుగ్గలి** త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా స్థాయి అధికారుల ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ (ఈవీఎం) పై రెవెన్యూ అధికారులు ఓటర్లకు అవగాహన కల్పించారు.

ఈ అవగాహనకార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన తుగ్గలి లోని పోలింగ్ బూత్ 108, 109,110 మరియు 111 సెంటర్ల యందు వీఆర్ఓ రహిమాన్ ఈవీఎం మిషన్లపై ఓటర్లకు అవగాహన కల్పించారు.రాబోయే సార్వత్రిక ఎన్నికలలోఅధికారులు తెలియజేసిన సూచనల ప్రకారం ఓటర్లు ఓటు వేయాలని వీఆర్వో రహిమాన్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజు,రెవెన్యూ కార్యాలయ సిబ్బంది నెట్టికంటయ్య,గ్రామ ప్రజలు తదితరులుపాల్గొన్నారు.

# పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ రెండో టన్నెల్లో మేఘా బ్రేక్ త్రూ

**- విజయవంతంగా రెండో టన్నెల్ను పూర్తి చేసిన ఎం ఈ ఐ ఎల్**

**- తొలి టన్నెల్ ను 2021 జనవరిలో పూర్తి చేసిన మేఘా సంస్థ**




**వెలుగొండ** పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ రెండో టన్నెల్ లో మేఘా బ్రేక్ త్రూ మంగళవారం జరిగింది. దీనితో ఈ ప్రాజెక్టులో రెండు టన్నెల్స్ నిర్మాణం చిన్న చిన్న పనులు మినహా పూర్తి అయినట్లే. టన్నెల్ బోరింగ్ మెషిన్ ద్వారా రెండు టన్నెల్స్ నిర్మాణాన్ని మేఘా ఇంజనీరింగ్ అండ్‌న్ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎం ఈ ఐ ఎల్ ) పూర్తి చేసింది. ఈ ప్రాజెక్ట్ టన్నెల్స్ తవ్వకం 15 సంవత్సరాల క్రితం ప్రారంభమైంది. 2020లో తోలి టన్నెల్ లో 3. 6 కిలోమీటర్లు, రెండో టన్నెల్ లో ఏడున్నర కిలోమీటర్ల పనులు చేపట్టిన ఎం ఈ ఐ ఎల్ విజయవంతంగా వాటిని పూర్తి చేసింది. టన్నెల్స్ తవ్వకాన్ని పూర్తి చేసిన అధికారులు , కాంట్రాక్టు సంస్థ, సిబ్బందిని ప్రభుత్వం అభినందించింది. తొలి టన్నెల్ ను ఎం ఈ ఐ ఎల్ 2021 జనవరి నెలలో పూర్తి చేసింది. 13 నెలల్లోనే మూడున్న కిలోమీటర్ల తవ్వకం పనులు పూర్తి చేసి ఈ టన్నెల్ ను పూర్తి చేసింది. తొలి టన్నెల్ పనులు ప్రారంభమైన 12 సంవత్సరాల తరువాత బ్రేక్ త్రూ ఐంది. రెండో టన్నెల్ లో ఏడున్నర కిలోమీటర్ల తవ్వకం పనులను టి బి ఎం ద్వారా ఎం ఈ ఐ ఎల్ మంగళవారం పూర్తి చేసింది. ప్రకాశం జిల్లా దోర్నాల సమీపంలోని కొత్తూరు నుంచి నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీశైలం ప్రాజెక్ట్ ఎగువ భాగంలోని కొల్లం వాగు వరకు రెండు టన్నెల్స్ తవ్వకం పనులను' ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలోని జల వనరుల శాఖ చేపట్టింది. తొలి టన్నెల్ ఏడు దయా మీటర్ల వ్యాసార్ధంతో, రెండో టన్నెల్ 9 . 2 దయా మీటర్ల వ్యాసార్ధంతో తవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో టన్నెల్ పొడవు 18. 82 కిలోమీటర్లు. తోలి టన్నెల్ నుంచి మూడు వేల క్యూసెక్కులు, రెండో టన్నెల్ నుంచి 8500 క్యూసెక్కులు చొప్పున రోజుకు ఒక టి ఎం సి నీటిని తరలించేలా వీటిని డిజైన్ చేశారు. వై ఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వై ఎస్ ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత రెండు టన్నెల్స్ పనులు ఎం ఈ ఐ ఎల్ చేపట్టింది. తొలి టన్నెల్ పనులు చేపట్టిన 13 నెలల కాలంలో మిగిలిన 3. 6 కిలోమీటర్ల తవ్వకాన్ని ఎం ఈ ఐ ఎల్ పూర్తి చేసి బ్రేక్ త్రూ సాధించింది. ఆ తరువాత రెండో టన్నెల్ పనులు ప్రారంభించి ఈ రోజు బ్రేక్ త్రూ సాధించింది ఎం ఈ ఐ ఎల్. ఈ టన్నెల్స్ పూర్తి అయ్యి శ్రీశైలం జలాశయం నుంచి నీటి తరలింపు ప్రారంభము అయితే ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతం తో పాటు, నెల్లూరు, కడప జిల్లా ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది. ప్రకాశం జిల్లాలో 3. 5 లక్షల ఎకరాలు, నెల్లూరు లో 80 వేల ఎకరాలు, కడప జిల్లాలో 30 వేల ఎకరాలకు సాగునీరు వెలుగొండ ప్రాజెక్ట్ వల్ల లభిస్తుంది. ఈ మూడు జిల్లాల్లోని 30 మండలాలకు చెందిన 16 లక్షల మంది ప్రజలకు తాగు నీరు అందుతుంది. వెలుగొండ టన్నెల్ లో ఆసియాలోనే అతిపెద్ద కన్వేయర్ బెల్ట్ ను ఉపయోగించారు. ఇది 39 మీటర్ల పొడవు ఉంది. టన్నెల్ తవ్వకం సమయంలో వచ్చే రాళ్లు, మట్టిని ఇది బయటకు తీసుకొస్తుంది. ఈ టన్నెల్స్ లో ఆడిటింగ్ లేకుండా పనులు పూర్తి చేశారు. ఏదైనా టన్నెల్ నిర్మించే సమయంలో ఆడిటింగ్ చేస్తారు. ఆడిటింగ్ అంటే టన్నెల్ ఉపరితల భాగం నుంచి ఒక రంధ్రం చేసి దాని ద్వారా ఏవైనా అత్యవసర సమయాల్లో యంత్ర సామాగ్రి, వస్తువులు, కార్మికులను తరలించేందుకు ఉపయోగించే మార్గం. ఈ అవకాశం లేకపోవటం తో ఎం ఈ ఐ ఎల్ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ టన్నెల్ పనులు చేపట్టిన తరువాత అనేక అవాంతరాలు ఎదుర్కొంది. ప్రాజెక్ట్ నిర్మాణానికి అవసరమైన ఇసుక, సిమెంట్, ఇనప సామగ్రి , యంత్రాలను కర్నూల్ జిల్లా సంగమేశ్వరం నుంచి 125, 800 టన్నుల బరువును మోయగలిగే రెండు పంట్ల ద్వారా కొల్లం వాగు వరకు తరలించి, అక్కడి నుంచి వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతానికి తరలించింది ఎం ఈ ఐ ఎల్ . పంటు ఈ సామాగ్రిని తరలించేందుకు పది గంటల సమయం పట్టేది. ప్రాజెక్ట్ లో పనిచేసే సిబ్బందిని శ్రీశైలం డ్యామ్ నుంచి స్పీడ్ బోట్స్ ద్వారా తరలించింది. ఏదైనా అనుకోని సంఘటన జరిగినపుడు ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతం నుంచి కార్మికులు సిబ్బందిని తీసుకురావాలంటే కనీసం రెండు గంటల సమయం పడుతుంది. టన్నెల్ లోపల పనిచేసే కార్మికులు 60 డిగ్రీల సెంటీగ్రేడ్ అంత వేడిని భరించాల్సి వచ్చేది. పనిచేసే కార్మికులు సిబ్బందికి అవసరమైన మంచినీటిని కూడా మరబోట్ల ద్వారా తరలంచాల్సిన క్లిష్టమైన పరిస్థితి నెలకొన్నా వాటన్నింటిని అధిగమించి ప్రాజెక్ట్ పనులు పూర్తి చేశామని పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ ఎం ఈ ఐ ఎల్ మేనేజర్ పీ. రాంబాబు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ పనులు జరిగే ప్రాంతం అభయారణ్యంలో ఉంది. ఇక్కడ వన్యప్రాణులకు ఇబ్బంది కలిగించేలా ఎలాంటి పనులు చేపట్టకూడదు. ప్రతి రోజూ సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం లోగానే పనులు చేపట్టాలి. ఆ తరువాత ఎలాంటి వాహన, యంత్ర కదలికలు ఉండకూడదు. ఈ ప్రాజెక్ట్ అంతా నీలం సంజీవరెడ్డి పులుల అభయారణ్యం పరిధిలో ఉండటమే దీనికి ప్రధాన కారణం. ఆ నిబంధలు పాటిస్తూనే ఎం ఈ ఐ ఎల్ పనులు పూర్తి చేసింది. అదే సమయంలో ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి వల్ల పనులకు ఆటంకం కలగకుండా ప్రత్యేక చర్యలను ప్రభుత్వ సహకారంతో ఎం ఈ ఐ ఎల్ తీసుకుంది. పనులు జరిగేలా చూసింది. ప్రతి సంవత్సరం వచ్చే భారీ వర్షాలు, వరదల ప్రభావం కూడా పనులపై పడకుండా ఎం ఈ ఐ ఎల్ చర్యలు చేపట్టింది . ఇదిలా ఉంటె జలవనరుల శాఖ ఈ ఈ పురార్ధన రెడ్డి వెలుగొండ టన్నెల్ బ్రేక్ త్రూ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టతరమైన వెలుగొండ ప్రాజెక్ట్ పనులను ఇష్టంతో చేసి పూర్తి చేశామని అన్నారు. పులుల అభయారణ్యంలో ఈ ప్రాజెక్ట్ ఉన్నా అన్ని నిబంధనలు పాటించి పనులు పూర్తి చేశామని, వచ్చే సీజన్లో నీటిని ఈ టన్నెల్స్ ద్వారా విడుదల చేస్తామని తెలిపారు.

# మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకట రాముడుకు ఎంపీ టికెట్ ఇవ్వాలి

**తుగ్గలి** ఉమ్మడి జిల్లాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడుకు ఎంపీ టికెట్ కేటాయించాలని తుగ్గలి మండల పరిధిలోని గల కడమకుంట్ల గ్రామ ప్రజలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంగళవారం రోజునకడమకుంట్ల గ్రామంలో వారు మాట్లాడుతూ స్థానికంగా ఉంటూ స్థానిక సమస్యలు తెలిసిన వారికే ఎంపీ టికెట్లు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా అభిమానం మరియు ఆదరణ కలిగిన మాజీజిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడుకు ఎంపీ టికెట్ తప్పకుండా ఇవ్వాలని వారు తెలియజేశారు.ఎన్నో సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలోనే ఉంటూ,పార్టీ అభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేసిన బత్తినవెంకటరాముడుకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఎంపీ టికెట్ కేటాయించాలని వారు తెలియజేశారు.సామాన్య మానవుడిగా ప్రజలతో మమేకమై స్థానిక ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తన వంతు కృషిచేస్తున్నాడని వారు తెలియజేశారు.అదేవిధంగా ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా కురుబ కులానికి చెందిన నాయకుల మరియు ప్రజల సహకారం మెండుగా కలిగిన ఉమ్మడి జిల్లాల మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు కు ఎంపీ టికెట్ తెలుగుదేశం పార్టీ అధిష్టానం కేటాయించాలని వారు తెలియజేశారు. స్థానికంగా సమస్యలు తెలిసినవారికి పట్టం కడితే అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని వారు తెలియజేశారు.ఈకార్యక్రమంలో టిడిపి కురువ సాధికార కమిటీ మెంబర్ కురువ నరేష్,పెద్ద పకీరప్ప,చిన్న పకీరప్ప,నాగేశ్వరరావు,మారిక శ్రీరాములు, హనుమంతు,లింగన్న,సుదర్శన్,ఇబ్రహీం భాష, వడ్డే శ్రీనివాసులు,పెద్ద బండప్ప,కాసింవలి, కాయల శంకరయ్య,భాస్కర్,వడ్డే రవి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా ఆఫ్రికా ట్రేడ్ కౌన్సిల్ చైర్మెన్ ఏవీఎన్ రెడ్డి తొలగింపు

**తిరుపతి** ఇండియా ఆఫ్రికా ట్రేడ్ కౌన్సిల్ గౌరవ్ చైర్మెన్ ఏవీఎన్ రెడ్డిని ఆ పదవి నుంచి తొలగిస్తూ కౌన్సిల్ నోటీసులు జారీ చేసింది. 2022అక్టోబరు 27న ఆయన గౌరవ చైర్మెన్ గా హైదరాబాద్ నోవాటెల్ హోటల్ లో పదవీబాధ్యతలు చేపట్టారు. అయితే ఆయన తన పదవిని దుర్వినియోగం చేశారని కనుగొన్నట్లు పేర్కొంది.

పలువురు వ్యక్తుల నుంచి డబ్బు దోపిడీ చేసినట్లు తెలిపింది. పరారీలో ఉన్నతన సొంత బంధువులైన అక్షయ్ రెడ్డి,ఆవుల గౌతమి లను కౌన్సిల్ లో నియమించినట్లు పేర్కొంది. ఏదైనా వ్యాపారం చేయడానికి లేదా సంస్థ తరుపున డబ్బు స్వీకరించడానికి అతనికి ఎలాంటి అధికారం లేదని సాధారణ ప్రజలకు ఇందుమూలంగాహెచ్చరిస్తున్నట్లు తెలిపింది. అతనితో సంబంధాలు కలిగి ఉండే వ్యక్తులు అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు చెప్పింది. ఏవీఎన్ రెడ్డి అనధికార, చట్టవిరుద్ధమైన చర్యకు సంస్థ ఏవిధంగాను బాధ్యత వహించదని కౌన్సిల్ తెలియజేసింది.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్..

## ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు రాజీనామా

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు రాజీనామా చేశారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు ఎంపీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కొంతకాలంగా పార్టీలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు శ్రీకృష్ణదేవరాయలు తెలిపారు.పల్నాడు ప్రజలు తనను ఎంతో ఆదరించారని ఆయన పేర్కొన్నారు. గత ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించారని గుర్తుచేశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేశానని స్పష్టం చేశారు. ఏ పార్టీలో చేరే అంశంపై స్పష్టత ఇవ్వలేదు. దీనిపై రేపోమాపో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# " తెలంగాణ ఉద్యోగ, పెన్షనర్స్‌కు వెంటనే డిఏ,డిఅర్ లను ప్రకిటించాలి"

**హైదరాబాద్ :** తెలంగాణ జాయింట్ స్ట్రగుల్ కమిటీ పక్షాన నేడు ప్రతినిధి బృందం ,ఐటి శాఖా మంత్రి శ్రీ శ్రీధర్ బాబు గారినీ కలిసి ,సన్మానించి,వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రానికి విదేశీ పెట్టుబడులను రాబట్టడం లో విజయం సాధించిన సందర్భంగా అభినందనలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, పెన్షనర్లకు బకాయి పడ్డ 3 డిఏ,డిఅర్ లను వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి గారిని కలిసిన వారిలో తెలంగాణా జాయింట్ స్ట్రగుల్ కమిటీ చైర్మన్ తిరువరంగం ప్రభాకర్,సెక్రెటరీ రవీందర్ రెడ్డి, మునిసిపల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు తాజ్మోహన్ రెడ్డి, ప్రభాకర్,తదితరులు ఉన్నారు

# అంగ్లేయులకు ఎదురొడ్డి నిలిచిన దేశభక్తుడు చంద్రబోస్

**- గాంధీ భవన్ లోసుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో జగిత్యాల మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు**



**జగిత్యాల :** :సాయుధ పోరాటం తోనే స్వాతంత్ర్యం సాధ్యమని నమ్మి ఆంగ్లేయులకు ఎదురొడ్డి నిలిచి దేశ భక్తిని చాటుకున్న గొప్ప వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని జగిత్యాల జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేందర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ,బతికేపల్లి సర్పంచు తాటిపర్తి శోభారాణి లు అన్నారు.మంగళవారం హైదరాబాద్ గాంధీ భవన్ లో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి వేడుకలను జగిత్యాల, కరీంనగర్ జిల్లాల మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి, శోభారాణి లు మాట్లాడుతూ తను నమ్మిన సిద్ధాంతం కోసం పరితపించారని కొనియాడారు. భారతదేశాన్ని ఆంగ్లేయుల పాలన నుండి విముక్తి కలిగించి, దేశానికి స్వాతంత్ర్యం కోసం ప్రజలను, ముఖ్యంగా యువతను చైతన్యపరిచడాని పేర్కొన్నారు. సుభాష్ చంద్రబోస్ వంటి దేశభక్తుడి ఆశయాలకోసం యువత ముందుకు నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గోపాల్ రావు పేట్ సర్పంచ్ , కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి , రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చెర్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రిటైర్డ్ లెక్చరర్ రమణయ్య జన్మదిన వేడుకలు



**జగిత్యాల** ప్రభుత్వ విశ్రాంత ఉపన్యాసకులు జైశెట్టి రమణయ్య పుట్టినరోజు వేడుకలను ఆయన శిష్యులు జగిత్యాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.జగిత్యాల పట్టణంలోని అరవింద్ నగర్ లోని జైశెట్టి రమణయ్యనివాసంలో బర్త్డే సందర్భంగా మాజీమంత్రి, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆయననుశాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ వెంట జగిత్యాల రూరల్ మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు జున్ను రాజేందర్ , జగిత్యాల వర్తక సంఘం అధ్యక్షులు కమటాల శ్రీనివాస్ లు ఉన్నారు.

# రాష్ట్రంలో నియంత పాలన

**బద్వేలు** రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా నియంత పాలన నడుస్తుందని బద్వేల్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు క్లాస్ వన్ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్య నారాయణరెడ్డి ఆరోపించారు ఈ నియంత పాలనకుచరమగీతం పాడేందుకు రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు ఇటువంటి నియంత పాలన దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత ఏ రాష్ట్రంలో చూడలేదన్నారు కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనేనియంత పాలన సాగుతుందని ఆరోపించారు రాజధాని ఏదో చెప్పలేని దుస్థితిలో రాష్ట్ర ప్రజలు ఉండాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతగా రాజకీయంగా దిగజారి పోయారో చెప్పగానే తెలిసిపోతుందన్నారు ఒక్కరాజధానినీ బాగు చేయలేని ముఖ్యమంత్రి రాష్ట్రంలో మూడు రాజధానులు కడతాననిఉత్తర కుమార ప్రగల్భాలు పలకడం విడ్డూరంగా ఉందన్నారు మరో ఒకటి రెండు నెలల్లో అసెంబ్లీకి ఎన్నికలు వచ్చే అవకాశంఉందన్నారు అప్పుడు రాష్ట్ర ఓటర్లు వైకాపా పార్టీకి తగిన బుద్ధి చెబుతారని తెలిపారు తెలుగుదేశం పార్టీని నమ్ముకుంటే రాష్ట్ర భవిష్యత్తు ఎంతో బాగుంటుందన్నారు తెలుగుదేశం జనసేన కూటమిని రాష్ట్ర ప్రజలుఆశీర్వదించాలని ఆయన కోరారు అన్ని వర్గాల ప్రజలు బాగుపడాలని తెలుగుదేశం జనసేన పార్టీలు కోరుకుంటున్నాయని తెలిపారు రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పాలన సాగిస్తున్నట్లు ఆరోపించారు ఇదేమాటలు జగన్మోహన్ రెడ్డి చెల్లెలు పిసిసి అధ్యక్షురాలు షర్మిల చెప్పిన విషయాన్ని సూర్యనారాయణ రెడ్డి గుర్తు చేశారు కరెంట్ చార్జీలు పెరిగాయని ఎక్కడ చూసినా భూముల కబ్జాలు జరుగుతున్నాయని ఆరోపించారుకడప జిల్లాలో సున్నపురాళ్లపల్లె వద్దా ఉక్కు పరిశ్రమ కోసం రెండుసార్లు శంకుస్థాపనలు చేసిన పనులు మాత్రం ఇప్పటివరకు జరగలేదని సూర్యనారాయణ రెడ్డి తెలిపారు రంగుల పిచ్చోడు జగన్మోహన్ రెడ్డిని ఆరోపించారుతన పిన తండ్రి మాజీ మంత్రి వైయస్ వివేకానంద రెడ్డిని హత్య చేసిన వారు తన చుట్టే ఉన్న వారికి రక్షణ కవచముగా జగన్మోహన్ రెడ్డి ఉన్నట్లు తెలిపారు హత్య జరిగింది ఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు అసలు ముద్దాయిలు తప్పించుకు తిరుగుతున్నట్లు సూర్య నారాయణరెడ్డి ఆరోపించారు వివేకానంద రెడ్డి హత్య కోడి కత్తి శీను డ్రామా తోనే జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినట్లు తెలిపారు జరగబోయే ఎన్నికల్లో ఈడ్రామాలు ఏమాత్రం పనిచేయవని సూర్యనారాయణ రెడ్డి తెలిపారు

# కేసీఆర్‌పై చర్యలకు రెడీ అయిన కాంగ్రెస్.?

అంతే కాదు వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. హామీల అమలుకు ఇంకా సమయం ఉన్నా మాజీ మంత్రులు కేసీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, ఎమ్మెల్సీ కవిత రేవంత్ సర్కార్‌పై ఎదురు దాడి మొదలు పెట్టారు. గ్యారంటీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నిస్తున్నారు.

### చర్యలకు సిద్ధమై సర్కార్..

సర్వం తప్పులు చేసి ప్రజలు ఓడించడంతో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ నేతలు, కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడాన్ని నాయకులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. ఈమేరకు మంత్రులు సీఎంకు విన్నవిస్తున్నారు. బీఆర్ఎస్‌కు చెక్ పెట్టాలని కోరారు. దీంతో రేవంత్ సర్కార్ ఆ పని మొదలు పెట్టింది. రూ.80 వేల కోట్ల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు దెబ్బతినడంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఇప్పటికే రంగంలోకి దిగిన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్ట్‌మెంట్ అధికారులు విచారణ మొదలు పెట్టారు.

### మధ్యంతర నివేదిక రెడీ..

కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.3,200 కోట్లు దుర్వినియోగం అయినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈమేరకు విజిలెన్స అండ్ ఎన్‌ఫోర్సమెంట్ అధికారులు నివేదిక సిద్ధంచేస్తున్నారు. వారం పది రోజుల్లో దీనిని ప్రభుత్వానికి సమర్పించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నివేదిక ఆధారంగా గత ప్రభుత్వంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతలు చూసిన అధికారులు, మంత్రులతోపాటు, మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో బీఆర్ఎస్ నేతల దూకుడుకు చెక్ పెట్టవచ్చని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది.

# పార్లమెంట్ ఎన్నికల వేళ అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం

ఇప్పుడు రామమందిర ప్రారంభోత్సవాన్ని పెట్టుకున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తూ ఈ కార్యక్రమానికి దూరంగా ఉంది. దీంతో కాంగ్రెస్ హిందువుల మనోభావాలను పట్టించుకోలేదని, వారి సంతోషంలో భాగస్వామ్యం తీసుకోలేదు అనే టాక్ వినిపిస్తుంది.భారతదేశంలో 79 శాతం హిందువులు ఉండగా ఇందులో దాదాపు 50 శాతం హిందువులు హిందుత్వ భావజాలాన్ని గట్టిగా వినిపించేవారు మిగతా వారంతా అప్పుడప్పుడు పూజాధికాలు నిర్వహించే హిందువులు. మొత్తంగా ఇండియాలో మెజార్టీ హిందువులు. అయితే అయోధ్య రామ మందిర నిర్మాణం కోసం శతాబ్దాల కాలంగా హిందువులు వేచి చూస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రామ మందిరాన్ని నిర్మాణం చేసి రామమందిర ప్రారంభోత్సవానికి ముందు నుండి అయోధ్య అక్షింతల పంపిణీ వంటి కార్యక్రమాలతో ప్రజలలో హిందుత్వ భావజాలాన్ని పెంచి, అయోధ్య రామాలయం అంటే ఇది అందరు హిందువులది అని చెప్పే ప్రయత్నం చేసిన బిజెపి ఈ ప్రయత్నంలో సక్సెస్ అయింది. ప్రస్తుతం బిజెపికి అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవ కార్యక్రమంతో విపరీతమైన మైలేజ్ వచ్చింది. ఇది భవిష్యత్తులో జరగనున్న లోక్సభ ఎన్నికల పైన గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలోనూ మత ప్రాతిపదికన ఓట్లు పడిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేస్తున్నారు.

# రేవంత్ రెడ్డిని కలిసిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

మెదక్ జిల్లాకు చెందిన నలుగురు ఎమ్మెల్యేలు కలిసి వెళ్లి, ముఖ్యమంత్రిని కలిశారు. అయితే తాము మర్యాద పూర్వకంగానే కలిసినట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చెబుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి వద్ద గన్‌మెన్ల అంశాన్ని కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఈ ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగానే కలిసినప్పటికీ రాష్ట్ర రాజకీయాల్లో వీరి భేటీ చర్చనీయాంశంగా మారింది. ఓ వైపు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. మరోవైపు, కాంగ్రెస్ ప్రభుత్వం గత సర్కారు హయాంలో నిర్మించిన ప్రాజెక్టులపై విచారణ జరుపుతోంది. అక్రమాలు తేలితే బీఆర్ఎస్ బడా నేతలు జైలుకే అంటూ మంత్రులు, కాంగ్రెస్ నేతలు స్పష్టం చేస్తున్నారు. ఈ క్రమంలో వీరి భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారంటూ మంత్రులు ప్రకటిస్తుండగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలే బీఆర్ఎస్‌లో చేరతారంటూ గులాబీ పార్టీ నేతలు చెబుతుండటం రాజకీయంగా చర్చకు దారిస్తోంది. మరోవైపు, లోక్‌సభ ఎన్నికల తర్వాత సుమారు 30 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించడం గమనార్హం.

# చంద్రబాబు స్టార్ క్యాంపెయినర్ షర్మిల

కూడా చంద్రబాబు స్టార్ క్యాంపెయినరేన్నారు. రాష్ట్రాన్ని చీల్చిన కాంగ్రెస్ పార్టీలోనూ కొత్తగా కొందరు స్టార్ క్యాంపెయినర్లు చంద్రబాబు కోసం చేరారని ఆరోపించారు. కాంగ్రెస్ లో చేరింది ఆయన సోదరి షర్మిలనే కాబట్టి షర్మిలను ఉద్దేశఇంచి చేసినవేనని స్పష్టమవుతోంది. పసుపు కమలాల మనుషులు బాబుకు స్టార్ క్యాంపెయినర్‌లు ఉన్నారు. ఇంకా స్టార్ క్యాంపెయినర్‌లు చాలామందే ఉన్నారు. అమరావతిలో బాబు బినామీలు ఉన్నట్లే.. ఇతర పార్టీల్లో చంద్రబాబు బినామీలు స్టార్ క్యాంపెయినర్‌లు ఉన్నారు. కొందరు టీవీల్లో విశ్లేషకులు, మేధావుల పేరిట టీవీల్లో కూడా కనిపిస్తారని సీఎం జగన్ విమర్శించారు. చెడు మాత్రమే చేసిన చరిత్ర ఉన్న చంద్రబాబు నాయుడికి గజ దొంగల ముఠా ఉంది. ఆయనకు మంచి చేసిన ఘనతే లేదు. పాలనతో మోసం చేసిన ఘనతే ఉందని విమర్శించారు. ఏం చేయని ఆయనకు ఇంత మంది స్టార్ క్యాంపెయినర్‌లు ఉన్నారు. బాబును భుజాన మోసే ముఠా చాలామందే ఉన్నారు. జెండాలు జత కట్టిన వాళ్లంతా అనుకుంటున్నారని మండిపడ్డారు. తనకు అలాంటి వారు ఎవరూ లేరన్నారు.పొదుపు సంఘాల రుణమాఫీ చేస్తానని మేనిఫెస్టోలో చంద్రబాబు హామీ ఇచ్చారని ఎన్నికలయ్యాక మేనిఫెస్టో చెత్త బుట్టలో పడేశాడు. అక్కాచెల్లెమ్మలకు ఇచ్చిన ఆ మాట గాలి కొదిలేశాడు. అక్టోబర్ 2016 నుంచి ఆ అక్కాచెల్లెమ్మలకు సున్నా వడ్డీ పథకం రద్దు చేశాడు. అప్పట్లో.. పొదుపు సంఘాల రుణాలు కాస్త తడిసి మొపెడు అయ్యి వడ్డీలు, చక్రవడ్డీలు కట్టుకునే పరిస్థితికి వచ్చింది. పొదుపు సంఘాల అక్కాచెల్లెమ్మలు ఒక్క మోసంతో చంద్రబాబు నాయుడిగారి ఆటతో నష్టం జరిగిందని దెబ్బ పడింది అనడానికి ఇదే ఉదాహరణ. చంద్రబాబు మోసానికి ఏ గ్రేడ్, బీ గ్రేడ్ సంఘాలు కూడా కిందకు పడిపోయాయన్నారు. గతంలో జన్మభూమి కమిటీ స్థాయి నుంచి సీఎం స్థాయి దాకా లంచాలిస్తేనే పనులు జరిగేవని ఇప్పుడు పాదర్శకంగా సంక్షేమం అర్హులకు అందుతోందని జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కూడా ఓ పాలన ఉండేది. అప్పుడు కూడా ఒకే రాష్ట్రం, ఇదే రాష్ట్రం, ఇదే బడ్జెట్, మారిందల్లా కేవలం ముఖ్యమంత్రే. మిగిలినవి మామూలే. అప్పుల గ్రోత్ రేటు కూడా తక్కువే. మీ బిడ్డ ప్రభుత్వంలో అక్కచెల్లెమ్మమ ముఖంలో చిరునవ్వులు కనిపిస్తున్నాయన్నారు. గతంలో దోచుకో పంచుకో తినుకో ఉండేది. ఇప్పుడు మీ బిడ్డ బటన్ నొక్కుతున్నాడు నేరుగా మీ ఖాతాల్లోనే డబ్బు జమ అవుతోంది. తేడా గమనించమని కోరుతున్నానన్నారు.

# టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి.?

పారదర్శకంగా, కట్టుదిట్టంగా నిర్వహించే వ్యక్తికే బాధ్యతలు అప్పగించాలని సీఎం రేవంత్‌రెడ్డి భావిస్తున్నారు. ఈ నేథ్యంలోనే టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ బాధ్యతలను విశ్రాంత ఐపీఎస్‌కు అప్పగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఛైర్మన్ పదవి కోసం మహేందర్‌రెడ్డితో పాటు ఓ విశ్రాంత అధికారి, త్వరలో రిటైర్ అవనున్న మరో ఐపీఎస్ అధికారి పేర్లను ఎంపిక చేసినట్లు సమాచారం. వీరిలో మహేందర్‌రెడ్డి ఒక్కరే తెలంగాణకు చెందిన వ్యక్తి కావడంతో ఆయననే ఎంపిక చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ నియామక ఫైలును గవర్నర్ తమిళిసై ఆమోదం కోసం ప్రభుత్వం పంపినట్లు తెలుస్తోంది.గత ప్రభుత్వ హయాంలో ప్రశ్నాపత్రాలు లీక్ కావడం, పరీక్షల నిర్వహణలో బోర్డు విమర్శల పాలయింది. పరీక్షపేపర్ లీకులో బోర్డులో పని చేసే ఉద్యోగులే ఉండటం రాజకీయ దుమారం రేపింది. మళ్లీ ఇలాంటి ఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. నిబంధనల ప్రకారం బోర్డులో ఛైర్మన్, 10 మంది సభ్యులు ఉండాలి. ప్రస్తుతం ఇద్దరు సభ్యులు మాత్రమే ఉన్నారు. ఛైర్మన్ పదవితో పాటు 8 మంది సభ్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇద్దరు సభ్యులను పరిగణనలోకి తీసుకుంటే ఛైర్మన్‌తో పాటు తొమ్మిది మంది సభ్యుల్ని ప్రభుత్వం నియమించాల్సి ఉంది. బోర్డులో కీలకమైన కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పోస్టు కూడా ఖాళీగా ఉంది.

నిబంధనల ప్రకారం ఇతర రాష్ట్రాలకు చెందిన, తెలంగాణ ఐఏఎస్ ను ఈ పోస్టులో నియమించాల్సి ఉంటుంది. గతంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ గా పని చేసిన ఐఏఎస్ అధికారి సంతోష్ జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌గా నియమితులయ్యారు. అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా ఉంది. కొత్త బోర్డు సభ్యులను నియమించిన తర్వాత పోటీ పరీక్షలు నిర్వహించాలని సర్కార్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. టీఎస్‌పీఎస్సీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఇతర రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమిషన్ అనుసరిస్తున్న విధివిధానాలను అధ్యయనం చేసేందుకు ఉన్నతాధికారుల కమిటీని ఏర్పాటు చేశారు. కేరళ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెరుగైన విధానాలను కమిటీ అధ్యయనం చేసింది. కొన్ని రాష్ట్రాల పబ్లిక్ సర్వీసు కమిషన్ల పనితీరును పరిశీలించనుంది. తర్వాత అధ్యయన నివేదిక సభ్యులు ప్రభుత్వానికి అందజేయనున్నారు. కమిషన్‌లో పలు మార్పులు జరిగే అవకాశంద ఉంది. యూపీఎస్సీ ఛైర్మన్‌ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...పోటీ పరీక్షల నిర్వహణ పారదర్శకంగా నిర్వహించేందుకు సలహాలను కోరారు. కొత్త బోర్డు నియమించిన వెంటనే ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసే అవకాశం ఉంది. గ్రూప్-2 పరీక్షలతో ఇప్పటి వరకు పరీక్షల తేదీలు ప్రకటించని నోటిఫికేషన్లకు షెడ్యూల ప్రకటించనుంది.

# తెలంగాణ మేనిఫెస్టో హామీలతోనే లోక్‌సభ ఎన్నికలకు

### ప్రజా విశ్వాసాన్ని చూరగొన్న తెలంగాణ మేనిఫెస్టో

ప్రజలు కాంగ్రెస్ పార్టీ పై ఎంతో విశ్వసాన్ని చూపారు, ప్రతిపక్ష పార్టీ చేస్తున్న విమర్శలు చాలా తొందరపాటుగా ఉన్నాయి.. వారు చేస్తున్న విమర్శలను పట్టించుకుంటే పనులు జరగవని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది అని తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. మేనిఫెస్టో అంటే ప్రజలకు దగ్గరగా, అమలుకు నోచుకునే విదంగా ఉండాలని ఏఐసీసీ ప్రొఫెషనల్ కాంగ్రెస్ ఛైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి అభిప్రాయపడ్డారు. తెలంగాణ లో మంచి మేనిఫెస్టో అందించారు. అందుకే తెలంగాణ ప్రజలు విశ్వసించారన్నారు. ఏఐసీసీ మేనిఫెస్టో కేంద్ర మాజీ మంత్రి చిదంబరం గారి నేతృత్వంలో రూపొందుతుందని మ్యానిఫెస్టో పబ్లిక్ ఫ్రెండ్లీ గా ఉండాలి. క్రోని కాపిటల్ కు దూరంగా ప్రజావసరాలకు దగ్గరకు ఉండాలన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో సహకారం తీసుకుంటామని తెలిపారు.

### తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టోలోని కీలక అంశాలతో జాతీయ స్థాయిలో మేనిఫెస్టో

తెలంగాణ మేనిఫెస్టోపై జాతీయ కాంగ్రెస్ నాయకుల్లో పాజిటివ్ టాక్ నడుస్తోంది. దేశవ్యాప్తంగా ఇదే విధానాన్ని ప్రచారం చేయాలని ప్రపోజల్ పెట్టడం జరిగింది. నాలుగైదు కామన్ స్కీములతో పాటు, రాష్ట్రాల కోసం ప్రత్యేక అంశాలను మేనిఫెస్టోలో పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. అన్ని రాష్ట్రాల్లో తిరిగి కేంద్ర మేనిఫెస్టో కమిటీ అభిప్రాయాలను సేకరిస్తోంది. అందులో భాగంగానే తెలంగాణ నుంచి మేనిఫెస్టో కమిటి అభిప్రాయాల సేకరణ జరపింది.

### కమిటీ సమావేశంలో పాల్గొన్న కీలక నేతలు

మేనిఫెస్టో కమిటీ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపదాస్ మున్షితో పాటు ఏఐసీసీ ప్రొఫెషనల్ కాంగ్రెస్ ఛైర్మన్ ప్రవీణ్ చక్రవర్తి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శులు రోహిత్ చౌదరీ, మన్సూర్ అలీ ఖాన్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మేనిఫెస్టో కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ మేనిపెస్టోలోని అంశాలు జాతీయ మేనిఫెస్టోలోనూ ఉండే అవకాశాలు ఉన్నాయి.

# బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులుగా కొత్త వారికి ప్రాధాన్యం

### లోక్‌సభకు పోటీ చేసేందుకు సీనియర్ల వెనుకడుగు

బీఆర్ఎస్ టిక్కెట్ కోసం ఒక్కో నియోజకవర్గానికి ఐదు నుంచి పది మంది పోటీ పడతారు. కానీ ఇప్పుడు లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సీనియర్లు వెనుకడుగు వేస్తున్నారు. దీంతో ఆసక్తి చూపని వాళ్లను అసలు లెక్కలోకి తీసుకోవడంలేదు. అభ్యర్థులపై ఎలాంటి సూచనలు కూడా ఇవ్వడంలేదు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై కేసీఆర్ కసరత్తు చాలాకాలంగా చేస్తున్నారు. అయితే నియోజవకర్గాల సమీక్షల్లో కూడా అభ్యర్థులపై కనీసం హింట్ ఇవ్వడం లేదు. చేవెళ్ల నుంచి రంజిత్ రెడ్డి పోటీ చేస్తారని ప్రకటించారు కానీ.. ఇంకొకరికి సీటు ఖాయం చేయలేదు. చివరికి కేసీఆర్ కుటుంబ సభ్యులకూ టిక్కెట్లు ఖరారు చేయలేదు. చివరికి మెదక్ నుంచి కేసీఆర్, నిజామాబాద్ నుంచి కవిత పేర్లను కూడా ప్రకటించలేదు. వారిద్దరూ పోటీ చేయడం లేదని తేలిపోయింది. ఇక సిట్టింగ్ స్థానాల్లో అభ్యర్థుల్లో కనీసం ఆరుగురికి ఈ సారి టిక్కెట్ ఇచ్చే చాన్స్ లేదని భావిస్తున్నారు.

### కొన్ని చోట్ల సిట్టింగ్‌లకు చోటు

ఖమ్మం నుంచి నామా నాగేశ్వరరావు పేరును కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే ప్రకటించారు. ఖమ్మంలో పోటీ చేయడానికి ఆయన కంటే బలమైన అభ్యర్థి ఇంక ఎవరూ లేరు. ఆయన పోటీ చేయడం ఖాయమే. నల్లగొండ, భువనగిరి నియోజకర్గాల్లో పోటీకి పార్టీ నేతలు ఆసక్తి చూపిస్తున్నారు. గుత్తా సుఖేందర్ తన కుమారుడు పోటీ చేస్తారని చెబుతున్నారు. కానీ ఆయనకు కేసీఆర్ ఎలాంటి హామీ ఇవ్వలేదు. ఉత్తర తెలంగాణలో కరీంనగర్ బోయినపల్లి వినోద్ కుమార్ పోటీ చేస్తారా లేదా అన్నది కూడా ప్రకటించలేదు. మహబూబ్ నగర్ నుంచి పోటీ చేయడానికి ఇటీవల టీడీపీ నుంచి పార్టీలో చేరిన రావుల చంద్రశేఖర్ రెడ్డి పేరును గతంలో అనుకున్నారు కానీ ఎన్నికల ఫలితాల తర్వాత ఇంకా బలమైన అభ్యర్థిని రంగంలోకి దించాలన్న ఆలోచన కేసీఆర్ చేస్తున్నారని అంటున్నారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి 9 మంది లోకసభ సభ్యులు ఉన్నారు. వీరిలో ఇద్దరు, ముగ్గురు మాత్రమే పోటీ చేసే అవకాశాలు ఉన్నాయి. మిగిలిన వారిలో నాగర్ కర్నూలు ఎంపీ పార్టీకి దూరంగా ఉంటున్నారు. గతంలో ఆయన రేవంత్ రెడ్డిని కూడా కలిశారు. జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్‌కు ఈ సారి చాన్స్ ఉండదని భావిస్తున్నారు. అందుకే ఆయనకు చాన్స్ లేనట్లే. అదే సమయంలో కొంత మంది కీలక నేతలు, బడా వ్యాపారవేత్తలైన వారు కాంగ్రెస్ తరపున పోటీకి ఆసక్తి చూపుతున్నట్లుగా బీఆర్ఎస్ చీఫ్ అనుమానిస్తున్నారు. ఎవరు ఉన్నా లేకపోయినా అయితే బీఆర్ఎస్ చీఫ్ మాత్రం ఈ సారి బలమైన అభ్యర్థులను బరిలోకి దించాలని గట్టి పట్టుదలగా ఉన్నారు.

### తటస్థ ప్రముఖులను సంప్రదిస్తున్న కేసీఆర్

భారత రాష్ట్ర సమితి పేరుతో జాతీయ రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషించాలని భావించిన బీఆర్ఎస్ కు వచ్చే పార్లమెంట్ ఎన్నికలు సవాల్‌గా మారుతున్నాయి. అసెంబ్లీ ఫలితాలు నిరాశకు గురిచేసినా, పార్లమెంటు ఎన్నికల్లో ఓటమిని అధిగమించేలా మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవాలన్న లక్ష్యంగా పావులు కదుపుతోన్న గులాబీ దళానికి అసలైన సవాళ్లు ఎదురవుతున్నాయి.

అందుకే కేసీఆర్ తటస్థ ప్రముఖులపై దృష్టి సారించినట్లుగా చెబుతున్నారు. మల్కాజిగిరి నుంచి బీఆర్ఎస్ తరపున పోటీ చేయాలని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని కూడా పోటీ చేయాలని కోరారని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో వ్యాపారవేత్తలు కూడా బీఆర్ఎస్ తరపున పోటీ చేయడానికి సిద్ధంగా ఉండరన్న వాదన వినిపిస్తోంది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు విడివిడిగా జరగాలని కోరుకోవడమే బీఆర్ఎస్ పార్టీకి ముప్పుతిప్పలు తెచ్చి పెడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన మూడు నెలలకే మళ్లీ లోక్ సభ ఎన్నికల యుద్ధం చేయాల్సి వస్తోంది. అదీ కూడా రెండు జాతీయ పార్టీలతో. లోక్ సభ ఎన్నికలంటే జాతీయ పార్టీలకు అడ్వాంటేజ్ ఉంటుంది. ఇలాంటి సమయంలో ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ తమకే ఓటు వేయాలని ప్రజల్ని కన్విన్స్ చేయడం అంత తేలిక కాదు. అందుకే పోటీకి అభ్యర్థులు వెనుకాడుతున్నారు. తటస్థ ప్రముఖులు కూడా బీఆర్ఎస్ వైపు చూడటం సమస్యగానే మారుతోంది.

### ఇమేజ్, ఆర్థిక బలం, ప్రజాబలం ఉన్న నేతలకే చాన్స్

బీఆర్ఎస్‌కు గత ఎన్నికల్లో 9 లోక్ సభ సీట్లు వచ్చాయి. ఈ సారి వాటిని నిలబెట్టుకుంటే గొప్ప విజయం సాధించినట్లే. క్యాడర్ కు నైతిక బలం వస్తుంది. ఆ దిశగా కేసీఆర్ వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు.

మెదక్ వంటి చోట్ల గెలుపు నల్లేరు మీద నడక అయినప్పటికీ తేలికగా తీసుకోకూడదని డిసైడయ్యారు. ప్రతీ చోటా బలమైన అభ్యర్థుల్ని రంగంలోకి దించేందుకు కసరత్తు చేస్తున్నారు. గ్రేటర్ పరిధితో పాటు నల్లగొండ, పాలమూరు వంటి చోట్ల అనూహ్యమైన అభ్యర్థులు రంగంలోకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉత్తరాంధ్రలో పార్టీలోనే కీలకమైన, ప్రజల్లో ఉండే నేతల్ని బరిలోకి దించుతారని అంటున్నారు. ఫిబ్రవరిలోనే ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉండటంతో షెడ్యూల్ రాగానే అభ్యర్థుల్ని ప్రకటించే అవకాశం ఉంది.

# ఫిబ్రవరి నుంచే ఫ్రీ కరెంట్

కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రం అప్పులపాలైందని అందువల్లే హామీల అమలులో జాప్యం జరుగుతోందన్నారు. నిరుద్యోగ భృతి మొదలుకొని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల వరకు అన్ని హామీలను గత ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు అన్ని అక్రమాలపై విచారణ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా రాదని జోస్యం చెప్పారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఇది ఇలావుండగా, లోక్‌సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్‌లో 10 మంది ఎమ్మెల్యేలు కూడా మిగలరన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి 30 మంది ఎమ్మెల్యేలు వస్తారని కోమటిరెడ్డి సోమవారం నల్గొండలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా పేర్కొన్నారు. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో అక్రమాలతోపాటు ఛత్తీస్‌గఢ్ లో కరెంటు కొనుగోళ్లతో అవినీతి పడుతుందన్న అక్కసుతోనే తనపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారన్నారు. విద్యుత్ కేంద్రాల్లో అవకతవకలపై విజిలెన్స్ సిట్టింగ్ జడ్జి విచారణ అనంతరం కేసీఆర్ కుటుంబం తర్వాత జైలుకు వెళ్లేది ఆయనేనని అన్నారు.

# ధనవంతమైన జిల్లాగా రంగారెడ్డి

ఐటీ హబ్‌లు రంగారెడ్డి జిల్లా వైపు తరలిపోతున్నట్లు పేర్కొంటున్నారు.స్థూల జిల్లా దేశీయోత్పత్తి (జిడిడిపి) పరంగా కూడా, తెలంగాణలోని జిల్లాల జాబితాలో హైదరాబాద్ రెండవ స్థానంలో ఉంది. జిల్లా తలసరి ప్రతి వ్యక్తి జిల్లాలో సంవత్సరానికి ఆర్జించే సగటు ఆదాయాన్ని ప్రతిబింబిస్తుంది. రంగారెడ్డి-రూ.8,15,996, హైదరాబాద్- రూ. 4,03,214, సంగారెడ్డి- రూ.3,08,166, మేడ్చల్-మల్కాజిగిరి-రూ.2,58,040, యాదాద్రి భువనగిరి-రూ.2,47,184, నల్గొండ-రూ.2,42,103, మహబూబ్ నగర్-రూ.2,40,900, మెదక్-రూ.2,32,384, భద్రాద్రి కొత్తగూడెం-రూ.2,28,582, జయశంకర్-రూ.2,23,481 కోట్లుగా ఉంది. తలసరి ఆదాయం ఆధారంగా టాప్ 10 ధనిక రాష్ట్రాల జాబితాలో తెలంగాణ మూడో స్థానంలో ఉంది. సిక్కిం మొదటి స్థానంలో ఉండగా.. గోవా రెండో స్థానంలో ఉంది.

# గంటా శ్రీనివాస్ రాజీనామా ఆమోదం

ఇవాళ ఆమోదించారు. ఈ మేరకు ఏపీ అసెంబ్లీ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో గంటా శ్రీనివాస్ మాజీ ఎమ్మెల్యేగా మారిపోయారు. గంటా రాజీనామా సమర్పించి మూడేళ్లు కావస్తుండగా ఇప్పుడు హఠాత్తుగా ఆయన రాజీనామాను స్పీకర్ ఆమోదించడం విశేషం. విశాఖ ఉత్తరం సీటు నుంచి 2019లో టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా రెండోసారి ఎన్నికైన గంటా శ్రీనివాసరావు.. ఆ తర్వాత పార్టీకి అంటీ ముట్టనట్టుగా ఉండిపోయారు. ఈ నేపథ్యంలో ఆయన వైసీపీలోకి ఫిరాయిస్తున్నారనే ప్రచారం కూడా జరిగింది. అయితే మూడేళ్ల తర్వాత తిరిగి యాక్టివ్ అయిన గంటా విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమంలోకి దూకారు. అప్పటి నుంచి పలు నిరసనల్లో పాల్గొంటున్న గంటా శ్రీనివాస్ ఇదే క్రమంలో వైసీపీ ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి పెంచేందుకు 2021 ఫిబ్రవరిలో రాజీనామా అస్త్రం ప్రయోగించారు.
విశాఖ స్టీల్ ఉద్యమంలో పాల్గొంటున్న సమయంలోనే గంటా శ్రీనివాస్ తన రాజీనామాను స్పీకర్ ఫార్మాట్ లో సమర్పించారు. అయితే అది వెంటనే ఆమోదం పొందకపోవడంతో ఆ తర్వాత స్పీకర్ తమ్మినేని సీతారాంను వ్యక్తిగతంగా కలిసి రాజీనామా ఆమోదించాలని కోరారు. అయినా ఆయన స్పందించలేదు. కానీ చివరికి ఎన్నికలు దగ్గరపడుతున్న క్రమంలో గంటా రాజీనామాను స్పీకర్ ఆమోదించారు. దీంతో ఈ వ్యవహారం వెనుక మరేదైనా కారణం ఉందా అన్నది తేలాల్సి ఉంది. గంటా శ్రీనివాస్ రాజీనామా ఆమోదం వెనుక త్వరలో జరిగే రాజ్యసభ ఎన్నికలే కారణంగా తెలుస్తోంది. టీడీపీకి రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసి తమ అభ్యర్థిని గెలిపించుకునే మెజార్టీ లేకపోయినా గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఎదురైన అనుభవాల్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అందిన ఫిర్యాదులపైనా స్పందించిన స్పీకర్ వారికి వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేశారు.

# జగన్ అన్నగారు..

విజయనగరం (ప్రశ్న న్యూస్) ప్రత్యేక హోదా కాంగ్రెస్ తోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన వైఎస్ షర్మిల దూకుడు పెంచారు. ఏపీ పీసీసీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి జిల్లాల పర్యటనకు ఆమె శ్రీకారం చుట్టారు.

విజయనగరం కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం ఉన్న పరిస్థితి నాకంటే.. మీ అందరికీ బాగా తెలుసని కార్యకర్తలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వస్తామని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకు వస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ప్రత్యేక హోదా తప్పకుండా వస్తుందని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒక సైన్యం లా పని చేయాలని పిలుపునిచ్చారు షర్మిలారెడ్డి. కాంగ్రెస్ పార్టీకి మాత్రమే రాష్ట్రంపై చిత్తశుద్ధి ఉందన్నారు. రాహుల్ గాంధీ ఇప్పటికే హామీ ఇచ్చారని... కేంద్రంలో అధికారంలో వస్తే ప్రత్యేక హోదాపై మొదటి సంతకం చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

### హోదా సాధించడంలో రెండు పార్టీలు విఫలం

ప్రత్యేక హోదా వచ్చి ఉంటే రాష్ట్ర అభివృద్ధి మరోలా ఉండేదన్నారు. స్పెషల్ స్టేటస్ సాధించడంలో తెలుగుదేశం పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు విఫలం అయ్యాయని షర్మిలా రెడ్డి విమర్శించారు. 15 ఏళ్లు ప్రత్యేక హోదా కావాలని మాట్లాడిన చంద్రబాబు, అధికారంలో వచ్చాక మరిచి పోయారని ఎద్దేవా చేశారు. హోదా అడిగితే చంద్రబాబును జైల్లో పెట్టించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు షర్మిలా రెడ్డి. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నపుడు 25 ఎంపీ స్థానాలు ఇస్తే స్పెషల్ స్టేటస్ తెస్తానంటూ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి జగన్ స్వలాభం చూసుకున్నారని విమర్శించారు.

### ఐదేళ్లలో ఒక్కసారి హోదా కోసం ఉద్యమం చేశారా.?

ఈ 5 ఏళ్లలో ఒక్క సారి కూడా హోదాపై జగన్ అన్న గారు ఉద్యమం చేసింది లేదంటూ షర్మిలా రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాష్ట్రానికి హోదా వచ్చి ఉంటే ఎన్నో పరిశ్రమలు వచ్చేవన్నారు. జగన్ అన్న గారు అధికారంలో వచ్చాక..జనవరి 1న జాబ్ క్యాలెండర్ అన్నాడని నాలుగున్నరేళ్లు మోసం చేసి ఇపుడు ఉద్యోగ నోటిఫికేషన్లు అంటున్నారని షర్మిలా రెడ్డి సెటైర్లు వేశారు. ఇప్పుడు నోటిఫికేషన్లు ఇస్తే ఉద్యోగాలు వచ్చేది ఎన్నడు జగన్ సార్ అంటూ విమర్శించారు. శ్రీకాకుళం నుంచి ఇచ్ఛాపురం వరకు బస్సులో ప్రయాణం చేశానన్న ఆమె మహిళలు చెప్పిన సమాధానం చూసి బాధ కలిగిందన్నారు. మద్య నిషేధం అని చెప్పిన నేతలు దాన్ని మరచిపోయారని ఎక్కడ చూసినా మద్యం దొరుకుతుందన్నారు. మద్యం రేట్లు పెంచి..పేదల ఇళ్లను మరింత గుల్ల చేశారని మండిపడ్డారు. మద్య నిషేధం చేయక పోతే ఓట్లు కూడా అడగన అంటూ జగన్ అన్నారని, మరి మద్య నిషేధం సంగతి ఎక్కడికి పోయింది జగన్ అన్న గారు అంటూ షర్మిలారెడ్డి ప్రశ్నించారు.

### బీజేపీతో ఎందుకు దోస్తీ చేశారు.?

పోలవరం ప్రాజెక్టును పట్టించుకోకుండా వదిలేశారని షర్మిలారెడ్డి విమర్శించారు. అభివృద్ధి పక్కన పెట్టి తెలుగుదేశం, వైసీపీ పార్టీలు బీజేపీ జపం చేస్తున్నాయని మండిపడ్డారు. బీజేపీకి రెండు పార్టీలు బానిసలు మారాయని, బీజేపీ వద్దని ఆంధ్ర రాష్ట్రం తిరస్కరిస్తే వీళ్ళు మాత్రం బీజేపీతో దోస్తీ చేయడం సిగ్గుచేటన్నారు. బీజేపీకి పూర్తిగా ఈ రెండు అమ్ముడు పోయాయని, బీజేపీ ప్రత్యేక హోదా ఇచ్చిందని దోస్తీ చేస్తున్నారా.? అంటే నిలదీశారు. పోలవరం పనులకు నిధులు ఇచ్చారా.? రెండు కోట్ల ఉద్యోగాలలో మన రాష్ట్రానికి 10 లక్షల ఉద్యోగాలు ఇచ్చారనా.? ఎందుకు దోస్తీ చేస్తున్నారో చెప్పాలన్నారు షర్మిలా రెడ్డి. ప్రజలు వద్దనుకున్న బీజేపీకి ఎందుకు అమ్ముడు పోయారో చెప్పాలని డిమాండ్ చేశారు.

# బాబుతోనే గిరిజనులకు భవిష్యత్తు

### - తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి సివేరి దొన్నుదొర

**అరకులోయ** వైఎస్ఆర్సిపికి ఓట్లు వేసిన గిరిజనులకు జగన్మోహన్ రెడ్డి నమ్మకద్రోహం చేశారని ఇక ఆదివాసీలకు చంద్రబాబుతోనే భవిష్యత్తని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జ్ సివేరి దొన్నుదొర అన్నారు.మండలంలోనిచినలబుడు పంచాయతీ గొందివలస గ్రామంలో స్థానిక సర్పంచ్ బురిడీ ఉపేంద్ర ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా దొన్ను దొర మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశత్వాన్ని ఎండగట్టి ప్రశ్నించిన ప్రతి ఒక్కరినీ పెత్తందారులుగానే జగన్మోహన్ రెడ్డి చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యిందని స్వేచ్ఛ, స్వతంత్రం పేపర్లకేపరిమితమయ్యాయని ఆవేదన వ్యక్తంచేశారు.ప్రభుత్వాలు ఎన్ని తప్పులు చేసిన ఎవరూ గొంతు ఎత్తకుండా వారిని తొక్కిపెట్టేయాలనే నిరంకుశ ధోరణి ఈ పాలకుల్లో ఏర్పడడం దుర్మార్గమన్నారు.

ప్రజాస్వామ్యంలో ఎవరైనా తమ గొంతును వినిపించుకునే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు.వైకాపా ప్రభుత్వం లో రాజ్యాంగం అణచివేయబడిందని జగన్మోహన్ రెడ్డి ఇక 2 నెలలే ముఖ్యమంత్రిగా ఉంటారని తర్వాత తెలుగుదేశంప్రభుత్వం ప్రజా ప్రభుత్వం రాబోతుందని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు.జనసేన, తెలుగుదేశం కలిసి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించబోతున్నాయని ప్రజలకు ఈ నిరంకుశ పాలన నుంచి విముక్తి లభించబోతుందని ధీమా వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో చినలబుడు సర్పంచ్ బురిడీ ఉపేంద్ర, టిడిపి నాయకులు కొమ్ములు నాయుడు, కిల్లో ద్రౌపది, నూకరత్నం, నీరజ కుమారి, పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, జంపన్న ఎంపీటీసీలు వంతల వెంకట్రావు, కిలో కుమార్, మాజీ సర్పంచ్ లు కిల్లో జగన్, మాజీ సర్పంచ్ లోకోయి మహాదేవ్, వంబి ఆనంద్, ఇలీ ఆర్మీ సుబ్బారావు, పాడి చందు, వార్డ్ మెంబర్ కిముడు త్రినాథ్, టిడిపి యువ నాయకులు కిల్లో శ్యామ్, టిడిపి నాయకుడు గొల్లోరి రాజు, మాజీ వైస్ సర్పంచ్ చిన్నయ్య, వార్డు మెంబర్ కృష్ణారావు, కార్యకర్తలు కిలో భాస్కరరావు, అర్జున్, సింహాద్రి, కమ్ము , వార్డ్ మెంబర్లు లొక్కోయి సీతారాం, బురిడీ గోకుల్ దాస్, కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# లావణ్య త్రిపాఠీ, బిగ్ బాస్ ఫేమ్ అభిజీత్

## - మిస్ పర్ఫెక్ట్ వెబ్ సిరీస్



తెలుగు వెబ్ సిరీస్‌లు ఇప్పుడు విరివిగా వస్తున్నాయి. ప్రముఖ నటి లావణ్య త్రిపాఠీ, బిగ్ బాస్ ఫేమ్ అభిజీత్ దుద్దాల, అభిజ్ఞ ఉతలూరు కీలక పాత్రల్లో పోషించిన 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్‌ను అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై సుప్రియ యార్లగడ్డ నిర్మించారు. విశ్వక్ ఖండేరావ్ దర్శకుడు. ఫిబ్రవరి 2వ తేదీ నుంచి డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో 'మిస్ పర్ఫెక్ట్' స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది. ఈ వెబ్ సిరీస్ ట్రైలర్‌ని నిన్న విడుదల చేశారు. ఈ వెబ్ సిరీస్‌లో అభిజీత్ మెయిన్ రోల్ చేస్తున్నారని అన్నప్పుడు చాలా హ్యాపీగా ఫీలయ్యాను అని చెప్పాడు దర్శకుడు విశ్వక్. 'నేను బిగ్ బాస్ చూడలేదు, కానీ అభిజీత్ చేసిన 'లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్', మరికొన్ని ప్రాజెక్ట్స్ చూశాను. తను ఆడిషన్ ఇవ్వాల్సిన అవసరం లేకున్నా..ఈ సిరీస్ కోసం ఆడిషన్ ఇచ్చాడు'. అని చెప్పాడు దర్శకుడు. ఇందులో లావణ్య లీడ్ రోల్ చేస్తున్నారు అనగానే ఆమె చేసిన 'అందాల రాక్షసి' లో ఆమె పర్ ఫార్మెన్స్ ఎలా ఉందో అలాంటి పర్ ఫార్మెన్స్ ఈ వెబ్ సిరీస్ లో కూడా తీసుకురావాలని అనుకున్నాను. కొత్త టాలెంట్ ను ప్రోత్సహించడం అంటే నాగార్జునకి చాలా ఇష్టం. న్యూ టాలెంట్ ను వెలుగులోకి తీసుకురావడమే ఈ సంస్థ ఉద్దేశం. ఇప్పుడు ఈ 'మిస్ పర్ఫెక్ట్' వెబ్ సిరీస్ తో మేము అదే ప్రయత్నం చేశాం, అని చెప్పారు నిర్మాత యార్లగడ్డ సుప్రియ. ఈ జర్నీలో హాట్ స్టార్ చాలా సపోర్ట్ చేసింది. ఈ సిరీస్ కోసం చాలా మంది అమ్మాయిలు నో చెప్పిన క్యారెక్టర్ చేస్తానంటూ ముందుకు వచ్చి తన గట్స్ ఎంటో ప్రూవ్ చేసింది అభిజ్ఞ. 'సోగ్గాడే చిన్ని నాయన' టైమ్ నుంచి లావణ్యతో నాకు మంచి స్నేహం ఉంది. మిస్ పర్ఫెక్ట్ కు తనే పర్ఫెక్ట్ అనిపించింది. ఒక చిన్న కథలో బలమైన క్యారెక్టర్స్ ఉండి మిమ్మల్ని ఆకట్టుకుంటాయి. ఫిబ్రవరి 2న డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో చూడండి, అని చెప్పారు సుప్రియ. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం రోజున మా సిరీస్ ట్రైలర్ రిలీజ్ చేసుకోవడం హ్యాపీగా ఉంది అని చెప్పారు ఈ వెబ్ సిరీస్ లో ప్రధాన పాత్ర పోషిస్తున్న లావణ్య త్రిపాఠి. 'ఈ సిరీస్ స్టార్ట్ చేసినప్పుడు నేను మిస్ పర్ఫెక్ట్. సిరీస్ కంప్లీట్ అయ్యేలోపు మిసెస్ పర్ఫెక్ట్ అయ్యాను. ఈ సిరీస్ కు ముందు నేను చేసిన కొన్ని ప్రాజెక్ట్స్ కు స్ట్రెస్ ఫీలయ్యాను. అలాంటి టైమ్ లో 'మిస్ పర్ఫెక్ట్' లాంటి ఒక స్క్రిప్ట్ దొరకడం రిలీఫ్ లా ఫీలయ్యాను. పాజిటివ్ ఫీలింగ్ కలుగుతోంది. అయోధ్యలో శ్రీరాముని ప్రాణప్రతిష్ఠ అభిజీత్ ముహూర్తంలో చేశారు. నా లైఫ్ లో ఇది మర్చిపోలేని సందర్భం అనుకుంటా, అని చెప్పాడు ఈ వెబ్ సిరీస్ లో లీడ్ యాక్టర్ గా వేసిన అభిజీత్. 'అన్నపూర్ణ సంస్థలో పనిచేయడం ఎప్పుడూ హ్యాపీగా ఉంటుంది. ఈ వెబ్ సిరీస్ స్క్రిప్ట్ బాగా నచ్చింది,లావణ్య గారితో కలిసి నటించడం సంతోషంగా ఉంది, అని చెప్పాడు అభిజిత్.

## ముంబై ఆస్పత్రి నుంచి

# సైఫ్ డిశ్చార్జ



దేవర షూటింగ్‌లో గాయపడ్డ సైఫ్ అలీఖాన్ కోలుకుని ఇంటికి చేరాడు. మోకాలి శస్త్రచికిత్స అనంతరం బాలీవుడు నటుడు సైఫ్ అలీ ఖాన్ ముంబైలోని కోకిలాబెన్ ఆస్పత్రి నుంచి మంగళవారం డిశ్చార్జి అయ్యారు. సైఫ్ అలీ ఖాన్ ఆస్పత్రి నుంచి తన కారులో వెళుతూ కనిపించారు. ఇలా గాయాలవడం, సర్జరీ వంటివి తమ వృత్తిలో భాగమని అంతకుముందు సైఫ్ పేర్కొన్నారు. అద్భుతమైన శస్త్రచికిత్స నిపుణుల పర్యవేక్షణలో చికిత్స జరగడం పట్ల సంతోషంగా ఉన్నానని చెప్పుకొచ్చారు. తనపై ప్రేమ కురిపిస్తున్న శ్రేయోభిలాషులందరికీ కృతజ్ఞతలని అన్నారు. ఇక హైదరాబాద్‌లో దేవర షూటింగ్ చిత్రీకరణ సమయంలో సైఫ్ అలీఖాన్ భుజానికి గాయమైంది. దీంతో సైఫ్ అలీఖాన్ ముంబైలోని కోకిలాబెన్ ఆస్పత్రిలో చేరాడు.

## బిగ్ బాస్ సీజన్-7లో చాన్స్ అంటూ

# నటి స్వప్నా చౌదరికి టోకరా



తెలుగు బుల్లితెరపై అత్యంత విజయవంతమైన రియాలిటీ షో బిగ్ బాస్. ఇప్పటివరకు ఏడు సీజన్లు జయప్రదంగా పూర్తి చేసుకున్న ఈ రియాలిటీ షోలో పాల్గొనేందుకు ఎంతోమంది ఉవ్విళ్లూరుతుంటారు. సరిగ్గా, ఈ అంశమే మోసగాళ్లకు ఊతమిస్తోంది. బిగ్ బాస్ తెలుగు సీజన్-7లో అవకాశం ఇప్పిస్తానంటూ తన నుంచి లక్షలు వసూలు చేశారని ప్రముఖ యాంకర్, నటి స్వప్నా చౌదరి జూబ్లీహిల్స్ పోలీసులను ఆశయించారు. తాను ఎలా మోసపోయిందీ స్వప్నా చౌదరి మీడియాకు వివరించారు. "నేను యాంకర్ గా, సినీ నటిగా సొంతంగానే ఎదిగాను. బిగ్ బాస్ షోలో కూడా కనపడి అందరికీ సర్ ప్రైజ్ ఇవ్వాలని అనుకున్నాను. ఈ క్రమంలో మొదట సత్య అనే వ్యక్తిని కలిశాను. సత్య నాకు తమ్మలి రాజు అనే వ్యక్తిని పరిచయం చేశాడు. అనంతరం వారు... మీ ప్రొఫైల్ బాగుంది, ఆల్రెడీ మీ ప్రొఫైల్ ను బిగ్ బాస్ నిర్వాహకులకు పంపించాము, ఒక ఐదు లక్షలు రెడీ చేసుకోండి అని చెప్పారు. నాకు అనుమానం వచ్చి, ఐదు లక్షలు ఎందుకు అని ప్రశ్నించాను. బిగ్ బాస్ షోకి వెళుతున్నారు కాబట్టి మీకు పబ్లిక్ రిలేషన్స్ (పీఆర్), కాస్ట్యూమ్స్ అవసరం అవుతాయి అని చెప్పారు. దాంతో నేను, పీఆర్ కావాలనుకుంటే మా ఫ్రెండ్ తల్లాడ సాయికృష్ణ ఉన్నాడని చెప్పాను. బయటి వ్యక్తిని పీఆర్ గా పెట్టుకుంటే వాళ్లు సినిమాలతో బిజీగా ఉండి, బిగ్ బాస్ షోపై శ్రద్ధ చూపించకపోవచ్చు అని సత్య, తమ్మలి రాజు పేర్కొన్నారు. బిగ్ బాస్ షో కోసం ప్రత్యేకంగా ఓ పీఆర్ ఉంటే మంచిదని అన్నారు. సోమవారం నుంచి శనివారం వరకు మీ కాస్ట్యూమ్స్ ఉంటాయి... వీకెండ్ లో నాగార్జున గారు వస్తారు కాబట్టి స్పెషల్ కాస్ట్యూమ్స్ ఉండాలి అని వారు వివరించారు. దీని కోసమే మేం డబ్బు అడుగుతున్నాం అని చెప్పారు. దాంతో నేను వారికి మొదట రూ.2.50 లక్షలు ఇచ్చాను. గతంలో బిగ్ బాస్ షోలో పాల్గొన్న ఇనాయా సుల్తానా, సూర్య, సత్యశ్రీలను తానే పంపించానని రాజు చెప్పాడు. సీజన్-7లో బోలే షావలీని పంపించింది కూడా తానే అని చెప్పాడు. నాకు సత్యతో ఒక ఏడాది నుంచి పరిచయం ఉంది. మేం ఈవెంట్ల గురించి మాట్లాడుకునేవాళ్లం. సత్యను నమ్మాను కాబట్టి, అతడు పరిచయం చేసిన తమ్మలి రాజును కూడా నమ్మాను. ఒకవేళ బిగ్ బాస్ చాన్స్ రాకపోతే నీ డబ్బు నీకు తిరిగిచ్చేస్తాము అని వారు నమ్మకంగా చెప్పారు. దాంతో వాళ్లను నమ్మి మోసపోయాను" అని వివరించింది. కాగా, సత్య, తమ్మలి రాజు ఇద్దరూ మాటీవీలో ఉద్యోగులు కాగా... వారిని మాటీవీ యాజమాన్యం ఉద్యోగాల నుంచి తొలగించినట్టు తెలుస్తోంది.



## రాముడి ప్రాణప్రతిష్ఠ..

# నాకు ప్రత్యేకం

## నటి లావణ్యత్రిపాఠి వెల్లడి

అయోధ్యలో బాలరాయుని ప్రాణప్రతిష్ఠ సోమవారం శోభాయమానంగా జరిగింది. ఈ సందర్భంగా మెగా కోడలు లావణ్య త్రిపాఠీ ఓ ఆసక్తికర పోస్ట్ షేర్ చేసింది. అయోధ్యలో పుట్టిన ఆమె ఆ ప్రాంతంతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంది. రాముని జన్మస్థలమైన అయోధ్యలో పుట్టిన నేను ప్రాణ ప్రతిష్ఠ వేడుకను తిలకించటం అదృష్టంగా భావిస్తున్నాను. నాతో సహా భారతీయులందరికీ ఇది గర్వించదగ్గ విషయం. ఈ పండగ వాతావరణంలో నేను రామ్ పరివార్ జ్యువెలరీ ధరించడం సంతోషంగా ఉంది. విగ్రహ ప్రాణప్రతిష్ఠ కేవలం అయోధ్యలోనే కాదు దేశమంతా ప్రాధాన్యత సంతరించుకుంది. దేశమంతా ఏకతాటిపైకి వచ్చి రాముడి రాకను సంబరాలు చేసుకుంటోంది. ఇది మనందరినీ ఏకం చేసే ఉత్సవం. ఇది మనలో ఐకమత్యాన్ని, అన్ని వర్గాలవారూ ఒక్కటే అన్న భావాన్ని పెంపొందిస్తుంది. మనసులో అపార భక్తిని నింపుకుందాం.. అయోధ్యలోనే కాకుండా దేశమంతా శాంతియుతంగా ఉండాలని కోరుకుందాం.. జై శ్రీరామ్' అని తన పోస్ట్‌లో పేర్కొంది మెగా కోడలు లావణ్యా త్రిపాఠీ. ఈ పోస్ట్‌కు చీరకట్టులో ఉన్న ఫోటోను జత చేసింది. శ్రీరామపట్టాభిషేకాన్ని సూచిస్తున్నట్లుగా ఉన్న రామ్ పరివార్ ఆభరణం ఆకట్టుకుంది. ఆ ఆభరణాన్ని ధరించి అయోధ్య రామాలయ ప్రారంభ కార్యక్రమాన్ని సెలబ్రేట్ చేసుకుంది లావణ్య త్రిపాఠీ.

# అయలాన్-2 కూడా రెడీ




తెలుగు, తమిళ ప్రేక్షకుల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న నటుడు శివకార్తికేయన్. ఈ టాలెంటెడ్ హీరో నటించిన చిత్రం అయలాన్. ఆర్ రవికుమార్ డైరెక్షన్‌లో తెరకెక్కిన ఈ చిత్రంలో టాలీవుడ్ భామ రకుల్ ప్రీత్ సింగ్ హీరోయిన్‌గా నటించింది. తమిళనాట పొంగల్ కానుకగా జనవరి 12న విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకుంది. అయలాన్ తెలుగు వెర్షన్ జనవరి 26న గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా తెలుగు రిలీజ్ డేట్ ఇంకా రాకముందే మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ అందించారు. ఈ సూపర్ హిట్ సినిమాకు సీక్వెల్ కూడా రెడీ అవుతున్నట్టు ప్రకటించారు. అయలాన్ 2 ఒకే అయింది. కేజేఆర్ స్టూడియోస్, ఫాంటోమ్‌ఎఫ్ ఎక్స్ స్టూడియో సంయుక్తంగా ఈ విషయాన్ని ప్రకటించాయి. అయలాన్ సక్సెస్‌తో తాము రెండో పార్టును మీ ముందుకు తీసుకురాబోతున్నట్టు తెలియజేశారు. కోలీవుడ్ నుంచి రాబోతున్న పర్‌ఫెక్ట్ పాన్ వరల్డ్ సినిమా కావడం ఖాయమని అంటున్నారు ట్రేడ్ పండితులు. ఇండియన్ సినిమాలో మాస్టర్ లాంటి సినిమా కోసం జనవరి 18న అయలాన్ 2 కోసం అధికారికంగా ఒప్పందం చేసుకోవడం జరిగింది. అయలాన్‌లో శరద్ కేల్కర్, ఇషా కొప్పికర్, భానుప్రియ, యోగి బాబు, కరుణాకరన్, బాల శరవణన్ ఇతర కీలక పాత్రలు పోషించారు. శివకార్తికేయన్ మరోవైపు రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో ఓ సినిమా కూడా చేస్తున్నాడని తెలిసిందే. ఎస్‌కె21గా వస్తున్న ఈ మూవీలో సాయిపల్లవి హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన నయా అప్‌డేట్ రావాల్సి ఉంది.

## ఇండియానా జోన్స్‌లా మహేశ్ సినిమా




సూపర్‌స్టార్ మహేశ్‌బాబు, అగ్ర దర్శకుడు రాజమౌళి కలయికలో 'ఎస్ఎస్ఎంబీ29' రూపొందనున్న విషయం తెలిసిందే. ఈ చిత్రం ఎప్పుడెప్పుడు మొదలవుతుందా అని సినీ ప్రియులు ఎంతో ఆతురతగా ఎదురుచూస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ చిత్ర రచయిత వి.విజయేంద్ర ప్రసాద్ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సినిమా గురించి అప్‌డేట్ ఇచ్చారు. ఆ చిత్రం 'ఇండియానా జోన్స్'లా ఉంటుందని క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతానికి ఈ సినిమాకి టైటిల్ ఖరారు కాలేదు. కథ ఎక్కువగా అడవి నేపథ్యంలో సాగుతుంది. పీరియాడికల్ కథ కాదు. స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయి. మ్యూజిక్ సిట్టింగ్స్ జరుగుతున్నాయని తెలిపారు. 'ఈ సినిమాతో మహేశ్‌బాబు ఇమేజ్ మరింత పెరిగే అవకాశం ఉందా? అన్న ప్రశ్నకు 'ఏ సినిమాలో అయినా ప్రధాన పాత్ర పోషించే నటులకు మంచి గుర్తింపురావాలని మా వంతు ప్రయత్నం చేస్తాం' అని విజయేంద్రప్రసాద్ పేర్కొన్నారు. అంతే కాదు బాలీవుడ్‌లో 'బజరంగి భాయిజాన్' సీక్వెల్ కథ పూర్తయిందని, సల్మాన్‌ఖాన్‌కు వినిపించానని చెప్పారు. చిత్రీకరణ ఎప్పుడు ప్రారంభమవు తుందనేది చూడాలన్నారు. తన డ్రీమ్ ప్రాజెక్టు అయిన 'సీత'ను హాలీవుడ్ స్థాయిలో రూపొందిస్తామని, ఆ పాత్రకు సరిపడ కొత్త నటి కోసం అన్వేషిస్తున్నామని చెప్పారు.

# సిద్దార్థ్ రాయ్ ట్రైలర్ విడుదల




చాలా చిత్రాల్లో బాల నటుడిగా నటించిన దీపక్ సరోజ్ ఇప్పుడు కథానాయకుడిగా నటించిన చిత్రం 'సిద్దార్థ్ రాయ్'. దీనికి వి యశస్వి దర్శకత్వం వహించాడు. రధన్ సంగీతాన్నందించిన ఈ సినిమా ట్రైలర్ ఈరోజు విడుదలైంది. ఇందులో దీపక్ సరోజ్ సిద్దార్థ్ రాయ్ గా కనిపిస్తాడు, అలాగే అతని పాత్రకి రెండు వైవిధ్యాలున్నాయని అర్థం అవుతోంది. ఈ సినిమా ట్రైలర్ చూసాక ఇది కొంచెం అర్జున్ రెడ్డి సినిమాతో పోలుస్తారు అని అనిపిస్తోంది. ఈ సినిమా టీజర్ గత సంవత్సర విడుదలైంది, అప్పుడే ఈ సినిమా ఒక విభిన్నమైన ప్రేమకథా చిత్రమని తెలిసింది.

తాజాగా విడుదలైన ఈ ట్రైలర్ చూసాక ఈ సినిమా కచ్చితంగా వైవిధ్యంగా వుండబోతోంది అని కూడా తెలుస్తోంది. ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు ఈ సినిమాకి పనిచేశారని చిత్ర నిర్వాహకులు చెపుతున్నారు. కెమెరా శ్యామ్ కె నాయుడు, ఎడిటర్ ప్రవీణ్ పూడి పనిచేస్తుండగా ఈ సినిమాకి నిర్మాతలు జయ ఆడపాక, ప్రదీప్‌పూడి, సుధాకర్ బోయిన. కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం వి.యశస్వి. ఈ సినిమా ఫిబ్రవరి లో విడుదలవుతుందని ఈరోజు ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో చెప్పడం జరిగింది. ఇందులో కథానాయికగా తన్వి నేగి నటించగా, కీర్తన ఇంకో ముఖ్య పాత్రలో కనిపించనుంది.

# డిప్యూటీ మేయర్ ఇలాకాలో
# పుట్టగొడుగుల్లా అక్రమ షెడ్లు

- ఇష్టారాజ్యంగా నిర్మిస్తున్న అక్రమ షెడ్లకు అనుమతులేవి.?
- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు
- అక్రమ నిర్మాణాలకు, అక్రమ షెడ్లకు రాజకీయ నాయకుల అండ దండలు
- అధికారుల ప్రతాపమంతా అమాయక ప్రజలపైనేనా.?
- అక్రమ షెడ్ల కూల్చివేతకు ముహూర్తం ఎన్నడో.?



**తార్నాక (ప్రశ్న న్యూస్)** జిహెచ్ఎంసిలో టౌన్ ప్లానింగ్ అధికారుల, సిబ్బంది అవినీతి అంతా ఇంకా కాదు గత పది సంవత్సరాల నుండి బీఆర్ఎస్ ప్రభుత్వం పెంచి పోషించిన అవినీతి ఇప్పటికీ ఏమాత్రం తగ్గలేదన్న ఆరోపణలు ఉన్నాయి. అక్రమ షెడ్ నిర్మాణాలకు సికింద్రాబాద్ సర్కిల్ అడ్డాగా మారింది. అడిగే వారు లేక అక్రమ షెడ్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. ఎవరైనా ప్రశ్నిస్తే అక్రమార్కులు తప్పుడు కేసులు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారు అంటే ఎంత మేర బరితెగించి పోయారు అర్థం చేసుకోవచ్చు. అక్రమ షెడ్లను పట్టించుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో అక్రమార్కుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. అక్రమ నిర్మాణాలు జరగకుండా చూసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారులు కాసులకు కక్కుర్తి పడి అక్రమ షెడ్లకు ఆజ్యం పోస్తున్నారు. తార్నాక డివిజన్లో హెచ్ పీ పెట్రోల్ బంక్ పక్కన, బచ్పన్ స్కూల్ పక్కన ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టా రాజ్యాంగ అక్రమ షెడ్ల నిర్మాణాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేసిన రాజకీయ నాయకుల అండదండలతో ప్రభుత్వ నియమ నిబంధనలు కూడా లెక్క చేయకపోవడం విడ్డూరం. అక్రమ


ప్రజాప్రశ్న
అక్రమ షెడ్లకు నిలయంగా
సికింద్రాబాద్ సర్కిల్

నిర్మాణాల సంస్కృతి అక్రమ షెడ్లకు పాకడంతో జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. భారీ అక్రమ షెడ్డు నిర్మాణం జరుగుతున్నప్పటికీ అధికారుల మౌనం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా రాజకీయ నాయకుల అండదండతో యదే చ్ఛగా అక్రమ షెడ్డును నిర్మి స్తున్నప్పటికీ అది .కారులు తమకేమీ పట్టనట్లు వ్యవ



హరిస్తున్నారు. అధికారులు సామాన్యుల ఇళ్ల నిర్మాణాలను కూల్చేస్తున్నారు కానీ, డబ్బు, అధికార బలం ఉన్న నిర్మాణాదారుల వైపు కన్నెత్తి కూడా చూడటం లేదని లంచాలు తీసుకొని అధికారులు ఇలా చేయడంతో ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. అత్యంత దారుణంగా అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ కమిషనర్ రోనాల్డ్ రోస్, ఉన్నత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను, అక్రమ షెడ్లను కూల్చివేసి వాటిని ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# దేవాలయ ఖాళీ భూముల్లో భక్తుల కోసం కాటేజీల నిర్మాణం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ప్రభుత్వం టెంపుల్ టూరిజం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని భావిస్తోంది. దేవాలయ ఖాళీ భూముల్లో ఆలయ సందర్శకుల సౌకర్యార్థం కాటేజీలు నిర్మించే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో భట్టి విక్రమార్క అధ్యక్షతన దేవాదాయ శాఖ, పర్యావరణ, అటవీ శాఖలకు సంబంధించి బడ్జెట్ అంచనాల ముందస్తు సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎన్నో ప్రముఖ దేవాలయాలు, ప్రార్థనాలయాలున్న తెలంగాణా రాష్ట్రంలో టెంపుల్ టూరిజం అభివృద్ధికి విస్తృత అవకాశం ఉందన్నారు. ప్రధానంగా ఇతర రాష్ట్రాలకు చెందిన భక్తులు మరింత ఎక్కువ సంఖ్యలో సందర్శించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పెద్దగా ఆదాయం లేని దేవాలయాలకు దూప దీప నైవేద్యం కింద ఆర్థిక సహాయాన్ని అందించే పథకాన్ని మరింత సరళతరం చేయాలని సూచించారు. ప్రధానంగా అటవీ శాఖతో కలిసి టెంపుల్ టూరిజాన్ని, ఎకో టూరిజం తో కలిపి టూరిస్ట్ సర్క్యూట్స్ లను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో నాగోబా, మేడారం లాంటి గిరిజన జాతరలకు సంబంధించి దేశ, విదేశీ పర్యాటకులను ఆహ్వానించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని చెప్పారు.

### ఎకో టూరిజంకు నగర వాసుల్లో మంచి ఆదరణ

రాష్ట్రంలో అటవీ సంపద, వన్య ప్రాణుల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత నివ్వడంతోపాటు, ఏజెన్సీ, అటవీ భూముల్లో గిరిజనులకు ఆర్థిక పరమైన మేలు జరిగేలా ఆయుర్వేద సంబంధిత మెడిసినల్ ప్లాంటేషన్ లను చేపట్టాలని తెలిపారు. రాష్ట్రంలో ఆయుష్ శాఖ, ఆయుర్వేద మందుల కంపెనీలతో ఈ మెడిసినల్ ప్లాంటేషన్ లకు సంబంధించి మార్కెటింగ్ కు అనుసందానం చేయాలని అన్నారు. అటవీ ప్రాంతాల్లో సఫారీ, ఎకో టూరిజంకు నగర వాసుల్లో మంచి ఆదరణ ఉందని ,ఈ విధమైన పర్యాటకాభివృద్ధి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని భట్టి విక్రమార్క చెప్పారు. అటవీ ప్రాంతాల్లో వివిధ అవసరాలకు సోలార్ పవర్ యూనిట్లను ఏర్పాటు చేయాలన్నారు.

### పరిహారం రూ.10 లక్షలకు పెంపు

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న దేవుడి మాన్యాల పరిరక్షణతో పాటు, అన్యాక్రాంతమైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి



అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానానికి తెలంగాణకు చెందిన భక్తులు అత్యధికంగా సందర్శిస్తూ, గణనీయమైన ఆర్థిక వనరులు సమకూరుస్తున్నప్పటికీ, తెలంగాణా భక్తులకు కూడా తిరుమలలో ప్రాధాన్యత నిచ్చేలా చూడాలని భట్టి విక్రమార్కను కోరారు. వన్యప్రాణుల దాడుల్లో ఎవరైనా మరణిస్తే పరిహారాన్ని రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షకు తమ ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో బయోడైవర్సిటీ మేనేజ్మెంట్ కమిటీలను తిరిగి పునరుద్ధరించనున్నట్టు తెలిపారు. దేవాదాయ, అటవీ శాఖలకు సంబంధించి ప్రతిపాదిక బడ్జెట్ నిధులను ఉదారంగా కేటాయించాలని మంత్రి కొండా సురేఖ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు, దేవాదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, పర్యావరణ, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీ ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల ఫిర్యాదులపై స్పందన ఉండదా.?

- నాచారం డివిజన్లో భారీ అక్రమ షెడ్ ఫంక్షన్ హాల్ నిర్మాణం
- పత్రికలో కథనాలు వచ్చిన స్పందించని ఏసిపి గిరిరాజ్, జోనల్ కమిషనర్ పంకజ
- అక్రమ షెడ్లతో ప్రజల ప్రాణాలు పోతే ఎవరు బాధ్యత వహిస్తారు
- అధికారులకు, ప్రజాప్రతినిధులకు లంచాలు ఇస్తే ఉప్పల్ నియోజకవర్గం లో అక్రమ షెడ్లు కట్టుకోవచ్చ
- ఉప్పల్ నియోజకవర్గం లో ఇంకా కొనసాగుతున్న అవినీతి పాలన





**నాచారం (ప్రశ్న న్యూస్)** అవినీతి అక్రమాలపై ప్రజలు ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకొని జిహెచ్ఎంసి అధికారులు ప్రజా వాణి పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమం వలన వచ్చిన ఫిర్యాదులను అసలు తీరుస్తారా.? తీర్చగలరా.? అంటూ నాచారం డివిజన్ కు చెందిన తెలంగాణ రాష్ట్ర పరిరక్షణ సమితి అధ్యక్షుడు రాజు పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ ఏసిపి గిరిరాజ్ ఆధ్వర్యంలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసిన, పత్రికలో కథనాలు వచ్చిన ఏసీపీ స్పందించకపోగా అక్రమ నిర్మాణదారులతో చేతులు కలిపి భారీగా లంచాలు తీసుకుంటున్నారని అందుకోసమే అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహించిన కాప్రా సర్కిల్ ఏసిపి గిరిరాజ్ ను, న్యాక్ ఇంజనీర్ ను, చైన్ మెన్ ను వెంటనే సస్పెండ్ చేయాలని రాజు డిమాండ్ చేశారు. ప్రజల ఫిర్యాదులకు విలువ లేదా.? అధికారులు స్పందించరా.? జిహెచ్ఎంసి పరిధిలో ప్రజల ఫిర్యాదులకు అధికారుల నుండి ఎలాంటి స్పందన ఉండడం లేదని గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారులు భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని దానికి అప్పటి ప్రజాప్రతినిధులు, మంత్రులు ప్రోత్సహించారన్నారు.

ఇప్పుడు కూడా ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ఉండడంతో అవినీతి అక్రమాలను ఇంకా ప్రోత్సహిస్తున్నారని ఇంత భారీ అక్రమ షెడ్ నిర్మాణం జరుగుతుంటే ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోకుండా వాళ్లను ప్రోత్సహించడం, వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసమని రాజు అన్నారు. అక్రమ షెడ్లతో ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు పోతే ప్రజాప్రతినిధులు అధికారులు బాధ్యత వహిస్తారా.? మరి ఇప్పుడు ఎందుకు అక్రమ షెడ్లను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ స్పందించి వెంటనే సికే గార్డెన్ ఫంక్షన్ హాల్ పేరుతో నిర్మిస్తున్న భారీ అక్రమ షెడ్ ను వెంటనే కూల్చివేయాలని రాజు కోరారు.

## చైతన్యపురి పోలీస్ స్టేషన్
# సర్కిల్ ఇన్స్పెక్టర్‌కు బదిలీ వేటు

- వివాదాలకు కేరాఫ్ అడ్రస్, నిధుల పట్ల నిర్లక్ష్యం పై రేటు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న పోలీసు అధికారులపై కమిషనర్లు ఉక్కు పాదం మోపుతున్నారు. ప్రజా పాలనలో భాగంగా ప్రజలకు పోలీసు ఉన్నత అధికారులు దగ్గర కావడం తో ప్రజలలో పోలీసు శాఖపై నమ్మకం రోజురోజుకు పెరిగిపోతుంది. ప్రస్తుతం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మూడు కమిషనరేట్ల పరిధిలో ఉన్న కమిషనర్లు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కిందిస్థాయి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో ప్రజలలో చర్చ జరుగుతోంది. ఉన్నత అధికారులు ఇలా వ్యవహరిస్తే పోలీసు శాఖ ప్రజలకు మరింత దగ్గరవుతుందని సామాన్యులు తమ సమస్యలను పోలీసు అధికారులకు తెలపడానికి ముందుకు వస్తున్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని చైతన్యపురి ఇన్స్పెక్టర్‌పై కమిషనర్ సుధీర్ బాబు బదిలీ వేటు వేశారు. వివాదాలకు కేరఫ్ అడ్రస్‌లా పీఎస్ మారడం, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తుండంతో సీఐ నాగార్జునను రాచకొండ సీపీ సస్పెండ్ చేశారు. ఆయనను మల్టీజోన్-2కు అటాచ్‌చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. చైతన్యపురి ఠాణాలో కోర్టు వారెంట్లు అమలు చేసే బృందంలోని హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్‌బాబు, కానిస్టేబుల్ బీ. మల్లేశం, కోర్టు కానిస్టేబుల్ ఎం.నరేందర్‌లు ఐదు రోజుల క్రితం ఏసీబీకి పట్టుబడ్డారు. ఓ కేసులో నిందితుడి నుంచి రూ.3 లక్షలు లంచం వసూలు చేశారు. ఈ వ్యవహారంపై ఫిర్యాదు అందుకున్న అవినీతి నిరోధక శాఖ ముగ్గురు కాని స్టేబుళ్లను అరెస్టు చేసి రిమాండుకు తరలించింది. ఈ తతంగం కొన్నాళ్లుగా నడుస్తున్నా ఇన్స్పెక్టర్ పసిగట్టక పోవడం, స్టేషన్‌లో విధులు నిర్వహించే ఇద్దరు ఎస్సైల మధ్య మాటామాటా పెరిగి దూషించుకున్నట్లు తెలియడంతో ఇలాంటి ఘటనలతోపాటు విధి నిర్వహణలో నిర్లక్ష్యం తదితర కారణాలతో ఇన్స్పెక్టర్‌పై బదిలీ వేటు వేసినట్లు సమాచారం. డీఐ నాగరాజ్ గౌడ్‌కు ఇన్స్పె పెక్టర్‌గా బాధ్యతలు అప్పగించారు.

# భక్తజనసంద్రంగా అయోధ్య

- భారీగా తరలివస్తున్న భక్తులు
- బాలరాముడి కోసం ఉదయం నుంచే క్యూ
- ఉదయం 3లక్షల మందికి దర్శనం



**అయోధ్య (ప్రశ్న న్యూస్):** ప్రాణప్రతిష్ట రోజు కేవలం విఐపలకు మాత్రమే దర్శనమిచ్చిన అయోధ్య బాలరముడు మంగళవారం న ఉంచి సామాన్యులకు దర్శనమిచ్చారు. భవ్యమందిరంలో కొలువైన బాలరాముడిని దర్శించుకునేందుకు మంగళవారం భక్తులు పోటెత్తారు. అయోధ్య పురవీధులన్నీ రామభక్తులతో నిండిపోయాయి. శ్రీరాముడి దర్శనానికి సామాన్య భక్తులకు అనుమతి ఇస్తున్నారు. దీంతో తెల్లవారుజామున 3 గంటల నుంచే భక్తులు మెయిన్ గేటు వద్ద బారులు తీరారు. ఉదయం ఏడు గంటల నుంచే భక్తుల్ని నిర్వాహకులు అనుమతిస్తున్నారు. మరోవైపు ఆలయం బయట భారీగా భక్తుల ఎక్కువగా ఉంది. అవసరమైతే స్వామివారి దర్శన సమయాన్ని పొడిగించాలని రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ యోచిస్తోంది. రామ్ లల్లా దర్శనం కోసం రెండు స్లాట్‌లు కేటాయిస్తున్నట్లు ట్రస్ట్ ప్రకటించింది. ఉదయం 7గం. నుంచి 11.30 వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 7 గం. వరకు రెండు దఫాలుగా భక్తులను అనుమతిస్తామని ప్రకటించారు. దీంతో భక్తులు భారీగా తరలివచ్చారు. ఇప్పటికే అయోధ్యలో ఉన్న భక్తులు కాకుండా కొత్తగా వస్తున్న భక్తులతో అయోధ్య కిటకిటలాడింది. ఇకపోతే రామ్‌లల్లాకు రోజుకు ఆరుసార్లు హారతి నిర్వహిస్తారు. ఇందుకోసం భక్తులకు పాస్‌లు జారీ చేస్తారు. ఇప్పటి వరకు రామ్‌లల్లాకు రోజుకు రెండు హారతులు ఉండేవి. ఇకపై రోజుకు ఆరు హారతులు ఉంటాయని రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తెలిపింది. అలాగే రోజుకో వస్త్ర అలంకార విశేషం ఉంటుందని ప్రకటించింది. అంచనాలను నిజం చేస్తూ తొలి రోజునే అయోధ్య రామమందిరానికి భక్తులు పోటెత్తారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఉదయం సమయంలో సుమారు మూడు లక్షల మంది భక్తులు బాలరాముడిని దర్శనం చేసుకున్నారు. అంతే సంఖ్యలో భక్తులు ఆలయం బయట దర్శనం కోసం వేచి చూస్తున్నారు. భక్తులు భారీగా పోటెత్తడంతో అధికారులు రద్దీని నియంత్రించేందుకు ఏకంగా 8 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించాల్సి వచ్చింది. దర్శనాన్ని వాయిదా వేసుకోవాలని కూడా అధికారులు విజ్ఞప్తి చేసినట్టు తెలుస్తోంది. తెల్లవారుజామున మూడు గంటల నుంచే భక్తులు రామాలయానికి క్యూకట్టారని స్థానికులు తెలిపారు. అయోధ్య వాసులే కాకుండా, పొరుగు జిల్లాలైన లఖ్‌నవూ, బారాబంకీ, గొండా, బహ్రెయిచ్, ఉన్నావ్, గోరఖ్‌పూర్ నుంచి భక్తులు బాలరాముడి దర్శనం కోసం తరలివచ్చారు. ఉదయం ఏడు గంటలకు ఆలయ ద్వారాలు తెరుచుకోగానే భక్తులు పోటెత్తారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు అయోధ్యలో ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేశారు. రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. భక్తులు వేచి చూసేందుకు ఓ ప్రాంతం సిద్ధం చేశాం. అక్కడి నుంచి క్రమపద్ధతిలో భక్తులను ఆలయంలోకి అనుమతిస్తున్నట్లు అయోధ్య డివిజనల్ కమిషనర్ గౌరవ్ దయాళ్ మీడియాకు తెలిపారు. రద్దీ నిర్వహణ కోసం యూపీ స్పెషల్ ఫోర్సెస్‌కు, ఇతర భద్రతా సిబ్బందికీ ప్రత్యేక సూచనలు చేశామని అయోధ్య ఐజీ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మా బాధ్యత క్రౌడ్ మేనేజ్‌మెంట్ అయినప్పటికీ పోలీసింగ్ విధులు కూడా ఉన్నాయి. అయితే, భక్తులతో కటువుగా ఉండొద్దని సిబ్బందికి సూచనలు ఇచ్చాము. భక్తుల సౌకర్యం కోసం అన్ని చర్యలూ తీసుకుంటున్నాం అని ప్రవీణ్ కుమార్ తెలిపారు. శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్టు ప్రకటన ప్రకారం, భక్తులను ఉదయం 7 నుంచి 11.30 వరకూ దర్శనానికి అనుమతిస్తారు. ఆ తరువాత మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకూ మళ్లీ దర్శనాలను అనుమతిస్తారు. స్వామి వారికి నైవేద్యంగా భక్తులు పళ్లు, పాలను సమర్పించవచ్చని ట్రస్టు పేర్కొంది. ఆలయ వర్గాలు స్వామి వారికి రోజుకో అలంకరణ చేయనున్నాయి. సోమవారం తెలుపు, మంగళవారం ఎరుపు, బుధవారం ఆకుపచ్చ, గురువారం పసుపుపచ్చ, శుక్రవారం లేత పసుపుపచ్చ, శనివారం నీల వర్ణం దుస్తుల్లో స్వామివారు దర్శనమిస్తారు. ఇక ప్రత్యేక సందర్భాల్లో కూడా బాలరాముడి అలంకరణలో మార్పులు ఉంటయాని ట్రస్టు వారు తమ మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ సన్నద్ధం

- 25న హైదరాబాద్‌తో బూత్ లెవల్ మీటింగ్
- ముఖ్య అతిథిగా హాజరవుతున్న ఖర్గే

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** రానున్న సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సన్నాహాలు మొదలుపెట్టింది. దీనిలో భాగంగా ఈనెల 25వ తేదీ నుంచి రాష్ట్రస్థాయిలో కార్యకర్తల సమావేశాలు ప్రారంభించనుంది. సంస్థాగతంగా కార్యకర్తలను ఉత్తేజపర్చేందుకు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్వయంగా ఆఫీస్ బేరర్ల మీటింగ్‌ల్లో పాల్గొననున్నారు. వీటిలో భాగంగా తొలి సమావేశం తెలంగాణలో జరగనుంది. ఇటీవలే ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎల్‌బి స్టేడియంలో జరిగే బూత్‌లెవర్ మీటింగ్‌లో ఖర్గే పాల్గొంటారు. జనవరి 28వ తేదీన ఉత్తరాఖండ్, 29న ఒడిస్సా, ఫిబ్రవరి 3న దిల్లీ, 4న కేరళ, 10న హిమాచల్ ప్రదేశ్, 11న పంజాబ్, 13న తమిళనాడు, 15న ఝార్ఖండ్ సమావేశాలు నిర్వహించ నున్నారు. ఈ విషయాన్ని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. బూత్ నుంచి రాష్ట్ర స్థాయి వరకు కేడర్‌తో ఖర్గే సమావేశమవుతారని తెలిపారు. వచ్చే ఎన్నికలకు వారిని సమాయత్తం చేస్తారన్నారు. ఇటీవల జనవరి 4వ తేదీన జరిగిన ఓ సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ రేయింబవళ్లూ శ్రమించి 2024లో ప్రజలకు ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఇవ్వాలని పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. విభేదాలను పక్కన పెట్టాలని, మీడియాలో పార్టీ అంతర్గత విషయాలను ప్రస్తావించవద్దని ఆయన శ్రేణులకు సూచించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588